బడదీదీ

శరత్ చంద్ర చటర్జీ

రచితం

"చక్రపాణి"

అనువాదం

నాలుగణాలు

యువకార్యాలయం:

తెనాలి

యువానుబంధం

మొదటిముద్రణం : మార్చి 1939

వెల అణా కాపీలు

లక్ష్మీ ప్రెస్, తెనాలి.

రెండుమాటలు:

''బడదీదీ'' ని శరత్ బాబు చదువుకునే రోజుల్లో రచించాడు. అవ్వకు వీరూ వీరి మేనమామలూ కలిసి ''శిశు'' అనే పేరుతో రాత పత్రిక ఒకటి ప్రకటనచేశారు. ఈరచన అందులోనే వెలువడింది.

''శిశు'' ఎక్కువ రోజులు వెలువడ లేదు. పెద్దవారు చదువు పాడ వుతున్న దని నడుగుతూ ఉండటం వల్ల ఆపివేశారు తర్వాత కొన్నా ళ్ళకు ''ఛాయ'' అనే రాతపత్రికను వీరిమిత్రుల్లో ఒకరు వేవదీశారు. అం దులో వీరిరచనలు ఎక్కువగా ప్రకటింప బడినవి. ''భారతి'' అనేప్రసిద్ధ మాస పత్రిక 1908 లో బడదీదీ ని 'శిశు' నుంచి ఎత్తిమరల ప్రకటించింది. ఈసంగతి శరత్ బాబుకు తెలియదు. వారికి ఇదిరాసిన గుర్తు కూడా లేదు. దేవదాసు, చంద్రనాథ వగైరా నవలలు కూడా చిన్నతనంలో రాసినవే, అంటే 14—24 ఏళ్ళకు మధ్యన.

ఆంధారే ఆలో, చంద్రనాథ, దేవదాస్, విరాంత, స్వామి చరిత్రహీన వగైరా కథలను మూకీలుగా ఎవ్వడోతీశారు. తర్వాత న్యూథియేటర్సు వారు దేనాపావనా, (పూజారిణి, హిందీ) వల్లీనమాజ్, దేవదాస్ (హిందీ,ఆరవంలోకూడా) విజయా, గృహదాహ, (మంజిల్, హిందీ) టాకీలుగా తీశారు ఇంకో కంపెనీవారు 'పండిత మశాయ్' కూడా తీశారు. ఇవన్నీ శరత్ బాబు జీవించిఉండగా తీసినవే. వారు చనిపోయినాక న్యూథియేటర్సువారు 'బడదీదీ' ని హిందీలోనూ బంగాలీలోనూ తీశారు. ఇప్పుడే విడుదల కూడా అయింది.

౧

ఈప్రపంచంలో ఒకరకం మనుష్యులున్నారు—వారు గప్పున మండనూవచ్చును, చప్పున చల్లారనూవచ్చును. వారి వెనక సర్వకాలసర్వావస్థలయందూ ఒక మనిషి ఉండాలి—అవసరాన్నిబట్టి గడ్డి వేసూ ఉండటానికి.

స్త్రీలు ప్రమిద వెలిగించబోయే ముందు, తైలమూ వత్తితోపాటు దాంట్లో ఇంకో పూచికపుల్లకూడా వేస్తారు. దీపశిఖతగ్గిపోయేటప్పుడు ఈచిన్ని పుడక చాలా అవసరం, ఎగదోయటానికి; అది లేకపోతే తైలమూ వత్తీ ఉన్నప్పటికీ దీపం వెలగదు.

సుధీంద్రుని ప్రకృతికూడా కొంతవరకు ఇలాంటిదే అతనికి బలమూ, బుద్ధీ, సాహసమూ—అన్నీ ఉన్నాయి. కాని ఏపనీ అతను ఒంటరిగా నెరవేర్చలేడు. కొంతమని అతను ఎంత ఉత్సాహంగాచేస్తాడో మిగతాది అంత పాలు మాలికగా వదలివేసి మెదలకుండా కూర్చుంటాడు. అప్పుడే

ఒక మనిషి అవసరం—అతన్ని పుట్టించటానికి.

సురేంద్రుని తండ్రి యు. పి. లో వకీలు. వంగదేశంతో అతనికి అంతగా సంబంధం లేదు. సురేంద్రుడు ఇక్కడనే యిరవయ్యో యేట ఎం. ఏ. ప్యాసయ్యాడు—కొంత స్వశక్తితోటీ, కొంత మారుతల్లి ప్రోద్బలం వల్లా! ఆ మారు తల్లికూడా ఇతని వెంట ఎంతగా పడుతూ ఉండేదంటే—అనేక సమయాల్లో సురేంద్రుడు తనకేమైనా స్వాధీనత్వాలున్నాయా అని సందేహిస్తూ ఉండేవాడు! సురేంద్రుడనే పేరుగల స్వతంత్రజీవి ఏదీ ఈజగత్తులో నివసించటం లేదు; విమాత ఇచ్ఛయే ఒకమనిషిరూపం ధరించి ఇనిపాటలూ, తిండితిప్పలూ, చదువుసంధ్యలూ, ప్యాసుకావటమూ మొదలగు పనులు నిర్వర్తిస్తూఉంటుంది! ఈ మారుతల్లి—తన సంతానం మీద కొంత ఉదాసీనత చూపించినా—సురేంద్రుని సంరక్షణలో మాత్రం లోటు ఉంచేదికాదు. ఇలాంటి కర్తవ్యపరాయణురాలైన స్త్రీశాసనంలో ఉండి సురేంద్రుడు చదువయితే నేర్చుకున్నాడు; కాని స్వావలంబనం మాత్రం నేర్చుకోలేదు. తనమీద అతనికి విశ్వాసంలేదు. ఏపని కూడా తనవల్ల చక్కగా నెరవేరుతుందనే నమ్మకం అతనికి లేదు. ఎప్పుడేది అవసరమో, ఎప్పుడేది చేయాలో కూడా అతనికి తెలియదు—ఇతరుల మీద పూర్తిగా ఆధారపడి ఉండేవాడు. జ్ఞానం వచ్చినప్పటినుంచీ ఈపది హేను సంవత్సరాలూ విమాత మీదనే భారం వేసి గడిపాడు.

మారుతల్లి యితనికి బోలెడు చాకిరి చేస్తూ ఉండేది.

ఇరవై నాలుగు గంటల్లో ఇరవై రెండు గంటలు తిరస్కారమూ, తిట్లూ, ప్రశ్నలూ, దెబ్బలూ, మూతివిరుపులూ సహించడమేకాకుండా పరీక్ష ఇంకా సంవత్సరమున్న దనగానే, సురేంద్రుని రాత్రంతా చదివించటంకోసం ఆమె తన నిద్రసుఖాన్నికూడా విసర్జించేది. సవతికొడుకు కోసం ఎవరింత ప్రయాసపడతారు? ఇరుగు పొరుగు అమ్మలక్కలు—ఈవిషయంలో మాత్రం — ఆమెను ఏకగ్రీవంగా మెచ్చుకొనేవారు కారు.

ఆమెకు సురేంద్రునిపై అంతరంగికప్రేమ ఉండేది. తిట్లూ, తిరస్కారాలు అయిపోయినాక సురేంద్రుని కళ్ళవెంట నీళ్ళు కారేవి. మారుతల్లి అది జ్వరానికి పూర్వలక్షణమని గ్రహించి, మూడురోజులవరకూ సగ్గుబియ్యపు జావ ఇచ్చేది. మానసిక ఉన్నతినిగురించీ, విద్యావిషయంలోనూ ఆమెదృష్టి మహాతీక్షణంగా ఉండేది. సురేంద్రుని ఒంటిమీద శుభ్రమైనవికానీ, లేక ఆధునిక పద్ధతిలోఉన్నవి కానీ దుస్తులు కనపడగానే, అతనికి షోకూ దర్జా బలిసిపోతున్నదని గ్రహించి, తక్షణమే అతని దుస్తులు రెండు మూడు వారాలవరకూ చాకలియింటికి పోనివ్వకుండా నిషేధించేది.

ఈవిధంగా సురేంద్రుడు కాలయాపన చేస్తున్నాడు. ఇలాంటి ప్రేమపూరితమైన కాపుదలలో పెరుగుతూ ఉండటంచేత, అప్పుడప్పుడు అతనికి జీవితంమీద నిరాశ కలుగుతూ ఉండేది. అందరూకూడా తమజీవితం ఇలాగే గడుపుతూ ఉంటారు కాబోలని ఒక్కొక్కప్పుడు తృప్తి పడు

తూండేవాడు. కాని అతని మిత్రులు వూరుకొనేవారు కారు. ఏదో ఒకటి అతని బుర్రకు ఎక్కించి పోతూ ఉండేవారు.

ఒకరోజున ఇలాంటిదే జరిగింది. అతని మిత్రుడు ఒకడు—'నీవంటి బుద్ధిమంతుడు విదేశాలకువెళ్లితే ఉన్నతి పొందటానికి ముందు చాలా అవకాశమున్నది. స్వదేశం తిరిగివచ్చినాక అనేకమందికి ఉపకారాలు చేయవచ్చు' అని సలహా యిచ్చాడు. సురేంద్రునికి ఈసలహా నచ్చింది. వన్యపక్షికంటె పంజరంలోనిపక్షే ఎక్కువ కొట్టుకు లాడుతూ ఉంటుంది. సురేంద్రుడు కల్పనా నేత్రంతో ముక్తవాయువునూ, స్వాధీనతా ప్రకాశాన్నీ కొద్దిగా చూడగలిగాడు. దానికే అతని పరాధీనప్రాణం ఉన్మత్తునివలె రెపరెప కొట్టుకుంటూ పంజరంలో తిరగ నారంభించింది.

సురేంద్రుడు తండ్రి దగ్గరకు వచ్చి తన్ను విదేశాలకు పంపించమని అడిగాడు. అక్కడికి వెళ్ళితే తానింకా ఉచ్చస్థితిలోకి వస్తాననికూడా చెప్పాడు. తండ్రి "ఆలోచించి చూస్తా" నన్నాడు. కాని మారుతల్లికి ఏమాత్రమూ యిష్టం లేదు. ఆమె తండ్రి కొడుకుల మధ్యకు తుపాను వలె వచ్చి అట్టహాసం చేస్తూ అన్నది:

"అయితే నన్నుకూడా విదేశాలకు పంపండి! లేకపోతే సురోను ఎవరు చూస్తారు? అన్నం తినటం, బట్ట కట్టుకోవటం కూడా చాతకానివాణ్ణి కాని చోటికి ఎలా పంపుతారు? బగ్గీ గుర్రాన్ని పంపినా ఒకటే వాణ్ణిపంపినా ఒకటే! గుర్రం కనీసం ఆకలి అవుతున్నదో నిద్రవస్తున్నదోనన్నా తెలుసు

కుంటుంది ... మీ సురోకు అదికూడా తెలియదు!" — తర్వాత మళ్లీ నవ్వు.

అతిగా నవ్వటం చూచి సురేంద్రుని తండ్రి చాలా సిగ్గు పడ్డాడు. సురేంద్రుకూడా ఈతథ్యాన్ని ఖండించలేనని తెలుసుకొని విదేశాలకు పోవాలనే ఆశ వదలిపెట్టాడు. అతని మిత్రుడు ఇది విని చాలా చింతించాడు. కాని విదేశాలకు పోయే సదుపాయమేదీ చేయలేకపోయాడు. ఆఖరికి అతను తేల్చిందేమంటే:

"ఇలా పరాధీనంగా ఉండటంకంటే బిచ్చమెత్తుకు తినటం మంచిది. అయినా నీలాగా 'మెమ్మే' ఘట్టున ప్యాసయిన కుర్రవాడు బిచ్చమెత్తాల్సిన అవసరం ఉండదని నా నమ్మకం," అని.

సురేంద్రుడు ఇంటికివచ్చి ఈ సంగతే ఆలోచిస్తూ కూర్చున్నాడు. ఆలోచించినకొద్దీ అతనికి మిత్రుడు చెప్పినమాటలే నిజంగా కనిపించినవి. బిచ్చమెత్తుకు తినటమే మంచిది! అందరూ విదేశాలకు పోలేనిమాట నిజమే; కాని ఈ విధంగా జీవన్మృతునివలె దినాలు ఎవ్వరూ గడుపుతూ ఉండరు!

ఒకనాటి అర్ధరాత్రి స్టేషనుకువచ్చి కలకత్తాకు టిక్కెట్టు తీసుకొని బండిలో కూర్చున్నాడు. అప్పుడే తండ్రికి ఒక ఉత్తరంకూడా వ్రాశాడు:— తను కొన్నాళ్ళపాటు ఇల్లు వదలి పెట్టుతున్నాడు. వెదకటం అనవసరం. ఒకవేళ జాడ తెలిసినాగానీ తను యింటికి వస్తానన్న నమ్మకం ఉంచనక్కరలేదు!

సురేంద్రుని తండ్రి ఉత్తరం భార్యకు చూపించాడు.

"సుఖంగా యిప్పుడు మనిషి అయ్యాడు. విద్య నేర్చుకున్నాడు; రెక్కలు వచ్చినవి—ఇప్పుడు ఎగిరి పోకపోతే యింకెప్పుడు ఎగిరిపోతాడు?" అన్నది మాతృమూర్తి.

అయినా తండ్రి చాలా వెదకించాడు. కలకత్తాలో ఉన్న మిత్రులందరికీ జాబులు వ్రాశాడు. కాని ఏమీ ప్రయోజనం లేకపోయింది. సురేంద్రుని జాడ చిక్కనే లేదు.

౨

జనసంకులమైన కలకత్తా రాజవీధిలో ప్రవేశించి సురేంద్రుడు తన పోరాటాన్ని గుర్తించాడు. ఇక్కడ తాను తిరస్కరించాలన్నా ఎవ్వరూ లేరు. రాతిబగళ్లు తన్ను శాసించే వారూ యెవ్వరూ లేరు. ముఖంవాడిపోయినా చూసేవాళ్ళు లేరు; ముఖంమాడ్చుకున్నా లక్ష్యపెట్టేవాళ్ళు లేరు. ఇక్కడ ఎవర్నివారు చూసుకోవలసిందే. ఇక్కడ బిచ్చం దొరుకుతుంది, కరుణకు స్థానమున్నది; ఆశ్రయం కూడా చిక్కుతుంది కాని తనకై తాను ప్రయత్నించాలి. తమకుతామై వచ్చి ఎవ్వరూ సౌఖ్యం కలిగించుకోరు.

తనకుతానుపోవటం, ఆశ్రయం వెతుక్కోవటం,సురేంద్రుడు ఇక్కడకు వచ్చిన తర్వాతనే నేర్చుకున్నాడు. ఆకలికీ నిద్రకూ మధ్యఉన్న కొద్ది తేడా కూడా తను ఇక్కడకు వచ్చిన తర్వాతనే తెలుసుకున్నాడు.

ఇల్లునదిలి చాలకాలమైంది. ఎప్పుడూ తిరుగుతూ ఉండటంచేత శరీరము అలిసిపోయింది, తెచ్చిన డబ్బుకూడా నిండుకోవటానికి సిద్ధంగా ఉన్నది; దుస్తులు మురికి అయి చిరిగిపోవటానికి సిద్ధంగా ఉన్నవి; రాత్రిళ్ళు తలదాచుకోవటానికి ఠికాణాలేదు. ఇంటికి ఉత్తరం వ్రాయాలంటే ఎంతో సిగ్గుగా ఉండేది. సుబ్బేంద్రుని కళ్ళలో నీరు తిరిగింది. మారు తల్లి స్నేహరహిత వదనం తలపుకు వచ్చినపుడు అతనికి ఇంటికి వెళ్ళాలనే కోరిక అడుగంటేది. ఒకప్పుడు అక్కడ ఉన్నట్లు అనుకోవటానికే భయపడేవాడు.

ఒకరోజున తనవంటి దరిద్రుని ఇంకొకడిని చూచి — "ఏం, బాబూ ! నీకిక్కడ తిండి ఎలా దొరుకుతున్నది ?" అని అడిగాడు.

అవ్యక్తకి కాస్త మందమతి. లేకపోతే ఎగతాళి చేసేవాడే! "చాకిరి చేసుకు తింటాను! కలకత్తాలో పనులకేమి తరుగు!" అని జవాబిచ్చాడు.

"నాక్కూడా ఏదన్నా పని చూపిస్తావా?"

"నీకేంపని చేతనవు ?"

సుబ్బేంద్రునికి ఏపనీ చాతకాదు. అందుకని ఏమి చెప్పాలా అని ఆలోచిస్తున్నాడు.

"నువ్వు కులీనుడవా ?"

సుబ్బేంద్రుడు అవుననన్నట్లు తల ఊపాడు.

"అయితే చదువెందుకు నేర్చుకోలేదు ?"

"నేర్చుకున్నాను."

అవ్యక్తి కొంచెం ఆలోచించి "అయితే ఆ ఇంటికిపో,

అక్కడ పెద్దజమిందారున్నాడు. ఏదో ఒకపని చూపిస్తాడు," అని చెప్పి వెళ్ళిపోయాడు.

సుబ్రాదుడు సింహద్వారముదాకా వచ్చి ఆగిపోయాడు. మళ్ళీ వెనక్కు వచ్చాడు. ఇలా ఒకటి రెండుసార్లు చేశాడు. ఆరోజున అతనివల్ల ఏమీ కాలేదు. మర్నాడు కూడా ఈవిధంగానే గడిచింది. ఈ రెండు రోజులూ కొంత సాహసం సమకూర్చుకొని మూడోనాడు లోపల ప్రవేశించాడు. లోపలఉన్న సేవకుడు "ఏం కావాలి?" అని ప్రశ్నించాడు.

"బాబు-"

"బాబుగారు ఇంట్లో లేరు."

సుబ్రదుని ముఖం ఆనందంతో వికసించింది. ఒక మహానిన భారంనుంచి అతడు విముక్తి పొందాడు. బాబుగారు ఇంట్లో లేరట! తన చాకిరినంగతీ, తన దుఃఖగాథా విన్పించవలసి రాలేదు. ఇదే అతని సంతోషానికి కారణం.

సుబ్రదుడు ద్విగుణితోత్సాహంతో దుకాణానికి తిరిగివచ్చి కడుపునిండా మిఠాయి తిన్నాడు. ఇక ఆవారంతా మహా ఆనందంతో తిరుగుతూ—రేపు ఏవిధంగా సంభాషణ మొదలుపెట్టితే తనపని సానుకూల మవుతుందా అని ఆలోచించ నారంభించాడు.

మరునాడు అతనికి ఉత్సాహ మంతగాలేదు. ఇల్లు దగ్గరకు వచ్చినకొద్దీ, తిరిగిపోవాలనే కోరిక అతనిలో ప్రబలం కాసాగింది. మెల్లగా సింహద్వారం దగ్గరికి వచ్చి ఆగిపోయాడు. లోపలకు పోవటానికి కాళ్లు ముందికి వేసినవి.

తనకోసం తాను నచ్చినట్లుగా అతనికేమాత్రమూ తోచటం లేదు. ఎవరో అతన్ని బలవంతాన పంపినట్లుగా ఉన్నది. ఎక్కువసేపు ద్వారంవద్ద వేచిఉండలేక ఇంట్లో ప్రవేశించాడు. మరల ఆభృత్యుడే తారసిల్లాడు.

"బాబుగారు ఇంట్లోనే ఉన్నారు. చూస్తారా?"

"ఆఁ," అన్నాడు సురేంద్రుడు.

"అయితే రండి."

పోవటం ఇంకా కష్టం. జమీందారుగారి ఇల్లు చాలా పెద్దది. పాశ్చాత్యపద్ధతిని అలంకృతమై ఉన్నది. చాలా గదులు—అంతటా పాలరాళ్లుపరచి ఉన్నాయి. విద్యుద్దీపాలతో ప్రతిగదీ శోభిల్లుతూ ఉన్నది. గోడలకు పెద్దఅద్దాలు, ఎన్నో తైలచిత్రాలు, ఎన్నో ఫొటోలు. ఇవి ఇతరులకు ఎలా ఉన్నా సురేంద్రునకే మాత్రం క్రొత్తకాదు. కారణం అతని తండ్రి ఇల్లుకూడా దరిద్రుని కుటీరంకాదు; కనీసం, అతను దరిద్రుని ఆశ్రయంలో పెరగలేదు. సురేంద్రుడు తాను చూడబోయే, వినయవిన్నపాలు చేయబోయే వ్యక్తినిగురించే ఆలోచిస్తున్నాడు. అతను ప్రశ్నిస్తే తాను ఏమి జవాబివ్వాలి?

ఇంక ఆలోచించటానికికూడా వ్యవధిలేదు. యజమాని ఎదురుగా కూర్చుని ఉన్నాడు—"ఏంకావాలి?" అని సురేంద్రుని ప్రశ్నించాడు.

మూడురోజులనుంచీ శ్రమపడి ఆలోచించుకొన్న సంగతులన్నీ మరచిపోయి సురేంద్రుడు "నేను—నేను—" అని తడబడ్డాడు.

జమీందారుగారిపేరు ప్రజారాజలాహిరి. తల్లి సౌరసిది. అకాలపర్వంకాదు నవమాసాలకే పుడ్డాడు. ధనవంతుడు. బోలెడు ప్రపంచ మూర్ఖత్వం. అందుకనే, కప్పున, సురేంద్రుని చూడగానే ఆశ్చర్యపోయాడు. "ఎవరు, బాబు! ఏం కావాలి నీకు?" అని అడిగాడు.

"వీడన్నా బిక్ష..."

"బిక్ష ?"

"వసి—"

ప్రజారాజబాబు మధ్యలో చేసి "నేను పని చూపిస్తానని నీకెవరు చెప్పారు?" అని అడిగాడు.

"దోనలో బిక్ష మని ఒకబ్బాయి అన్నాడు. అతనే మిమ్మల్ని దగ్గరికి పొమ్మన్నాడు."

"అలాగా! మీ నాన్నగారేరి?"

"పడవలో."

"అక్కడ ఎవరున్నారు?"

"సురేంద్రుడు చెప్పాడు."

"నీతండ్రి ఏమి చేస్తూ ఉంటాడు?"

సురేంద్రుడు "నాన్న నుంచి వ్యవసాయం గురించి ఇప్పటికే కాస్త నేర్చుకున్నాను—మీరుకూడా చూశారు," అన్నాడు నవ్వుకొంటూ.

"దానితో గడవటం లేదని నువ్వుకూడా సంపాదించటానికి వచ్చావా?"

"ఆఁ."

"ఇక్కడ ఎక్కడ ఉంటున్నావు?"

"ఫలానిచోటని లేదు. అక్కడా, అక్కడా—"

వ్రజబాబుకు కనికరం కలిగింది. సురేంద్రుని దగ్గర కూర్చొని బెట్టుకొని, "నీవింకా కుర్రవాడివి. ఈవయస్సులోనే ఇల్లు వదలవలసిపచ్చినందుకు నాకు చాలా చింతగా ఉంది. నీకేమీ పని చూపించలేను కాని, దొరికే సదుపాయం మాత్రం చేయగలను," అన్నాడు.

సురేంద్రుడు— "చిత్తం," అని వెళ్ళుతూ ఉండటం చూచి వ్రజబాబు అతన్ని పిలిచి— "ఇక అడగవలసిందేమీ లేదా ?" అని అడిగాడు.

సురేంద్రుడు విస్తుపోయి అలాగే నిలబడిపోయాడు.

"ఇప్పుడు ఎక్కడకు వెళ్తావు ?" అన్నాడు నవ్వుతూ వ్రజబాబు.

"ఏదన్నా ఒక దుకాణానికి."

"అక్కడే భోంచేస్తావా ?"

"రోజూ అలానే చేస్తున్నాను."

"నువ్వు ఎందాకా చదివావు ?"

"ఏదో కొద్దిగా—"

"మా అబ్బాయికి చదువు చెప్పగలవా ?"

సురేంద్రుడు మహాసంతోషంతో— "ఆ," అన్నాడు.

వ్రజబాబు మళ్లీ నవ్వాడు; దుఃఖంచేతా, దారిద్ర్యం మూలానా అతని బుర్ర చెడిపోయి ఉంటుందని మనస్సులో అనుకున్నాడు. ఎవరికి చదువు చెప్పాలో, ఏమి చదువు చెప్పాలో తెలుసుకోకుండానే అంతగా సంతోషించటం వెర్రివాని లక్షణం అనుకొన్నాడు— "వాడు

బి. ఏ. చదువు తున్నానంటే నువ్వు వాడికి ఎలా చెప్ప గలవు?" అని అడిగాడు.

"ఏదో విధంగా—" అన్నాడు సురేంద్రుడు గంభీరంగా.

వ్రజబాబు ఇకేమీ అడగలేదు. నౌకర్ని పిలిచి— "బంకూ, ఈ బాబుకు, ఉండేటందుకు ఒకగది చూపించి, స్నానం, భోజనాలసంగతి చూడు!" అని చెప్పి సురేంద్రుని వంక చూచి, "నువ్వు మా ఇంట్లోనే ఉండు. పనిదొరికే టంతవరకూ నువ్విక్కడ స్వేచ్ఛగా ఉండవచ్చు" అన్నాడు.

వ్రజబాబు భోజనం చేయబోయినప్పుడు పెద్దకుమార్తె మాధవిని పిలిచి—"అమ్మా, ఇవ్వాళ మనఇంటో ఒక దీనుడికి చోటిచ్చాను," అన్నాడు.

"ఎవరు, నాన్నా?"

"పాపం, ఎవరో దీనుడు. అతన్ని గురించి అంతకంటే ఎక్కువ నాకేమీ తెలియదు. కొద్దిగా చదివిన వాడి లాగానే కనపడుతున్నాడు. ఎలాగనుక్కున్నానంటే, మీ అన్నయ్యకు చదువుచెప్పాలన్నాకూడా ఒప్పుకున్నాడు. బి. ఏ. తుంటరివాడికి చదువుచెప్ప సాహసించినవాడు కనీసం, మీచెల్లికి చదువు చెప్పలేకపోతాడా? ప్రమీలకు ఇవ్వాళ్నే పాఠంలుగా నియమించాలని ఉన్నది."

మాధవి అడ్డుచెప్పలేదు.

సాయంకాలం వ్రజబాబు సురేంద్రుని పిలిపించి ఈ సంగతి చెప్పాడు. మర్నాటినుంచీ ప్రమీలకు సురేంద్రుని వద్ద చదవ నారంభించింది.

ప్రమీలకు ఏడో ఏడు. ఫస్టురీడరు చదువుతూ ఉన్నది.

మాధవి అక్కయ్యవద్ద "కప్ప" పాఠంవరకు చదువు కున్నది. ఆఅమ్మాయి పుస్తకాలూ, పలకా, బలపమూ, బొమ్మలూ, పిప్పరమెంటుబిళ్లలూ వగైరా పరికరాలతో చదవటానికివచ్చి కూర్చున్నది.

"Do not move—కదలవద్దు." అని సురేంద్రుడు చెప్పాడు.

ప్రమీల—"Do not move—కదలవద్దు," అని చదువనారంభించింది.

తర్వాత సురేంద్రుడు పలకా బలపమూ తీసుకొని లెక్కలువేస్తూ కూర్చున్నాడు. 'ప్రాబ్లం' తర్వాత 'ప్రాబ్లం' 'సాల్వ్' అవుతూఉన్నది. గడియారము ఏడు, ఎనిమిది, తొమ్మిది కొట్టింది. ప్రమీల కాసేపు అటూ ఇటూ బరుగుతూ, బొమ్మలపుస్తకం తిరగవేస్తూ, పండు కొంటూ లేస్తూ, పిప్పరమెంటు బిళ్లలు చప్పరిస్తూ, 'కప్ప' ఒంటిమీద సిరా పూస్తూ, అప్పుడప్పుడు—"Do not move—కదలవద్దు." అని పల్లిస్తూ—ఉంది.

"మాస్టరుగారూ, వెళ్లిపొమ్మంటారా?" అని చాలా సేపటికి ప్రమీల అడిగింది.

"వెళ్ళు."

ఉదయం ఈవిధంగా గడుస్తుంది. కాని సాయంత్రం కార్యక్రమంవేరు. ఉద్యోగం కోసం ప్రభాబాబు ఇద్దరు ముగ్గురు పెద్దమనుష్యుల పేర ఉత్తరాలు వ్రాసి ఇచ్చాడు; సురేంద్రుడు అవి జేబులో పెట్టుకొని బయలుదేరి వెళ్తాడు. ఎంతోవెదకి వాళ్ళిళ్ల దగ్గిరికి పోయి నిలబడి ఏమేడ

ఎన్ని అంతస్తులవైనదీ బయటవైపుకు ఎన్ని వాకిళ్ళున్నదీ, ఎన్ని కిటకీలున్నదీ, ఇంటిముందు లాంతరు స్తంభం ఉన్నదీ లేనిదీ—చూచి పొగ్గుకుంకే వరకు ఇంటికి చేరుకుంటాడు.

కలకత్తా వచ్చినాక సురేంద్రుడు చాలా పుస్తకాలు కొన్నాడు. వచ్చేటప్పుడు ఇంటివద్దనుంచి కూడా కొన్ని తెచ్చుకున్నాడు. రాత్రిపూట విద్యుద్దీపపు కాంతిలో అవే చదువుకుంటాడు. వ్రజబాబు ఎప్పుడైనా ఉద్యోగం విషయమై ప్రస్తావించితే, మాట్లాడకుండా నైనా ఊరుకునేవాడు, లేదా అవ్యక్తులు కనపడలేవ నైనా చెప్పేవాడు.

3

వ్రజబాబు భార్య చనిపోయి ఇప్పటికి నాలుగు సంవత్సరాలైంది. వృద్ధాప్యంలో ఈదుఃఖాన్ని వృద్ధులు గ్రహించవలసిందే. ఈ దుఃఖ మిలా ఉండగా, గోరుచుట్టు మీద రోకలిపోటువలె, వారి ప్రియ పుత్రిక **మాధవి** పదహారో యేట విధవ అయింది. ఈఘటన వ్రజబాబు శరీరంలోని సగం రక్తాన్ని పీల్చివేసింది. సాటివారిని లెక్కచేయకుండా చాలాకోరికతో కుమార్తె వివాహం చేశాడు. వాడికి బోలెడు డబ్బున్నది. అందుచేత, కుర్రవాని ఆస్తిపాస్తుల సంగతి విచారించలేదు. వారు చూచిందెల్లా, కుర్రవాని చదువూ, రూపమూ, ప్రవర్తనా!— ఇవిచూసే మాధవి నిచ్చి పెళ్ళి చేశాడు.

పదకొండోఏట **మాధవి**కి పెళ్లిఅయింది. మూడు సం

వత్సరాలు కాపురంచేసింది. ఆదరమూ, స్నేహమూ, ప్రేమా—సర్వమూ పొందింది కాని యోగీంద్రనాథుడే దక్కలేదు. మాధవీజీవితంలోని కోరికలన్నీ తుడిచివేసి, ప్రజాబాధ్యతలలో మునిగి ప్రపంచాన్ని అతడు స్వర్గం వెళ్లిపోయాడు. చనిపోయేముందు మాధవి చాలా ఏడుస్తూ ఉంటే... "మాధవీ, నిన్ను వదలిపెట్టవలసి వచ్చిందనే నాకు చింత. నాకు చావంటే భయంలేదు నువ్వు కష్టపడతావనే నాకు దుఃఖంగా ఉన్నది. నిన్ను నేను ఆదరించలేక పోయానే!" అని ఓదార్చాడు.

కట్టతెగిన ప్రవాహంలాగా అశుధార యోగీంద్రుని మృదువక్షస్థలంమీదుగా ప్రవహింప సారంభించింది. మాధవి తన్నిశోధారను తుడుస్తూ - "మళ్లీనిపాదసేవ లభించినపుడు అదరిపోతుకాని" అని అన్నది.

"మాధవీ, నా సుఖంకోసం అర్పిస్తూ ఉన్న నీ జీవితాన్ని ఇతరులకు సుఖం చేకూర్చటంలో సమర్పించు. ఎవరిముఖం మలినంగా కనపడుతుందో, వారి ముఖాలు ప్రఫుల్లితం చేయటానికి ప్రయత్నించు. ఇంకా ఏమి చెప్పేది, మాధవీ!" మళ్లీ ఆశ్రువులు కార్చాడు. మాధవి చీరె చెరగుతో ఒత్తింది.

"సన్మార్గంలో నడుచు. నీ పుణ్యంవల్లనే నన్ను తిరిగి పొందుతాను."

మాధవి అప్పటినుంచీ పూర్తిగా మారిపోయింది. ఆమెలో కాస్తాకూస్తా ఉన్న క్రోధాన్ని, హింసనూ, ద్వేషాన్ని, భర్త చితాభస్మంతోపాటు ఈ జీవితాని కం

తకూ గంగలో కలిపింది. ఈ జీవితంలో ఎన్నో కాంక్షలు, ఎన్నో కోరికలు! విధవ అయినంతమాత్రంచేత అవి పోవు. అందుచేతనే మాధవి అప్పుడప్పుడూ భర్తచెప్పిన మాటలు తలపుకు తెచ్చుకొంటుంది. వారు లేనప్పుడు ఇవన్నీ ఎందుకు? ఎవరికోసమై ఇతరులను హింసించాలి? ఎవరికోసమై ఇతరుల కళ్లవెంట నీరు కార్పించాలి? అసలు, ఇటువంటి హీనప్రవృత్తులు ఆమెలో ఎప్పుడూ లేవు. గొప్ప ఇంటిపిల్ల - ఆమెకు తీరని కోరికలంటూ లేవు; హింసా ద్వేషాలు ఆమె ఎరగనే ఎరగదు.

ఆమె ఉద్యానవాటికలో అనేక పుష్పాలు వికసించేవి. పూర్వం ఆ పుష్పాలను దండగుచ్చి భర్త మెడలో వేసేది. ఇపుడు భర్తలేడు. అలాగని ఆమె పూలచెట్లను కోట్టివేయలేదు. ఇప్పుడుకూడా వాటిన పూలు పూస్తున్నవి. భూమిమీద రాలిపడుతున్నవి. ఇప్పుడామె మూల గుచ్చని మాట సత్యం; కాని పోగుచేసి, దోసెళ్ళతో దీనులకు పంచి పెడుతూఉంటుంది. లేనివారికల్లా ఇస్తుంది. కొంచెం కూడా కృపణత్వం లేదు, ముఖవికృతి లేదు.

వ్రజబాబుభార్య చనిపోయిన నాటినుంచీ, కుటుంబంలో ఒక క్రమపద్ధతి ఏదీలేదు. ఎవరిగొడవలో వారుండేవారు. ఒకర్ని ఒకరు చూసేవారు కాదు; ఒకరి కొకరు తోడ్పడేవారు కాదు! అందరికీ తలా ఒక నౌకరూ ఉండేవాడు. నౌకర్లే వాళ్ళవాళ్ళ యజమానుల పనులు చూస్తూ ఉండేవాళ్ళు. వంటశాలలో వంటవారు వంటచేసేవారు. పెద్ద అన్నసత్రంలో వలె ఆకులు పరుచుకొని అందరూ కూర్చునే

వారు. దొరికినవారికి దొరకేడు—లేనివారికి లేదు. దొర కనివాడిగతి విచారించేవాడేలేడు. కాని ఏనాడైతే మాధవి భాద్రపదమాసపు నింపుగంగ వంటి రూపమూ, స్నేహమూ, మమతతో తండ్రియింటికి వచ్చిందో—అనాటినుంచీ ఈ కుటుంబంలో మళ్ళీ కొత్తవసంతం అంకురించింది. ఇప్పుడు అందరూ 'బడదీదీ' అనేవారే, అందరూ మాధవి అనేవారే—ఇంటి పెంపుడుకుక్కతోసహా పొద్దుక్రుంకే లోపల ఒకమాటు 'బడదీదీ'ని చూడాలనేదే! ఇంతమందిలో ఆమె ఒక్కతే స్నేహమయి; సర్వమయి! ఇంటి యజమాని దగ్గరనుంచి మేనేజరు, గుమస్తా, దాసదాసీలు, అందరూ బడదీదీని తలచేవారే! అందరూ ఆమెమీద ఆధారపడి ఉండేవారే! ఏకారణంచేతనైనా కానీండి, 'బడదీదీ' మీద తమకు ఒక హక్కు ఉన్నదని అందరూ ఎంచేవారు. స్వర్గంలో ఉండే కల్పతరువును మనము ఎప్పుడూ చూడలేము, చూస్తామో లేదో కూడా మనము ఘట్టిగా చెప్పలేము. కాని వ్రజబాబు కుటుంబంలో వుండే వ్యక్తులకు మాత్రం ఒక కల్పతరువు లభించింది; క్రిందకుపోయి చేయి చాచేవారు—నవ్వుముఖంతో తిరిగివచ్చేవారు.

ఇలాంటి పరివారంలో సురేంద్రుడుకూడా ఒక నూతన ఫక్కీగా జీవితం గడుపనారంభించాడు అందరూ ఒక వ్యక్తి మీదనే భారంవేయటంచూచి ఇతనుకూడా వారిని అనుసరించాడు. కాని ఇతరులకూ ఇతనికీ కొంత తేడా ఉన్నది. ఇతని నమ్మకం, బడదీదీ అనే జీవితపదార్థం ఒకటి ఈ ఇంట్లోఉన్నది; అందరినీ కనిపెట్టి ఉంటుంది; అందరి కోరి

కలూ నేరవేరుస్తూ ఉంటుంది; ఏది కావలసినా అక్కడ దొరుకుతుంది; అని!

తన అవసరాలకోసం తానే ఆలోచించవలసి ఉంటుం దని, కలకత్తా బజారుల్లో తిరిగేటప్పుడు సురేంద్రుకు కాస్త గ్రహించాడు. కాని ఇక్కడకు వచ్చినాక మళ్లీ గతజీవిత మంతా మరిచిపోయాడు—ఒకప్పుడు తలచవలసి వస్తుందని కూడా తలచలేదు.

చొక్కాలు, ధోవతులు, గొడుగు, చేతికర్ర, చెప్పులు, ఇలాంటి అవసరమైన వస్తువులు ఇతనికి కావలసినన్ని లభిం చినవి. భోంచేయటమే తడవుగా చేతులు తుడుచుకోన టానికి రుమాలుకూడా అతనికోసం సిద్ధంగా ఉండేది. కొత్తలో అతనికి ఆశ్చర్యంవేసి ఇవన్నీ ఎక్కడనుంచి వచ్చిన వని అడిగేవాడు 'బడదీదీ' పంపిందని జవాబువచ్చేది. ఫలహారాల పళ్లేనికికూడా బడదీదీ స్పర్శ తగిలిందని ఇపుడ తడు చూడగానే గ్రహించేవాడు.

ఒకనాడు లెక్కలు వేసేటప్పుడు కంపాస్ కావలసివచ్చి ప్రమీలతో—"ప్రమీలా! బడదీదీని అడిగి కంపాస్ తెచ్చి పెట్టు" అన్నాడు.

కంపాస్‌తో బడదీదీకి అవసరం ఉండదు. అది ఆమెదగ్గర లేదుకూడా. కాని, వెంటనే దానికోసం బజారుకు మనిషిని పంపింది. సాయంకాలం సురేంద్రుడు షికారుకుపోయి తిరిగివచ్చేవరకు అతను కోరినవస్తువు టేబిలుమీద ఉన్నది.

మర్నాటి ఉదయం ప్రమీల—"మాస్టరుగారూ! నిన్న అక్కయ్య దీన్ని పంపింది." అన్నది.

తర్వాతకూడా అప్పుడప్పుడు సురేంద్రుడు ఒకటీ అరా ఇలాంటి వస్తువులే కోరుతూ ఉండేవాడు. మాధవి వాటి కోసం చాలా చిక్కులు పడుతూ ఉండేది. చాలా పోట్లు తిరిగితే కాని ఇతనికోరికలు నెరవేర్చుతూ ఉండేదికాదు. కాని ఎప్పుడూ 'ఇవ్వలేను' అనే జవాబురాలేదు. ఎప్పుడన్నా హఠాత్తుగా ప్రయోగంలో "బడదీదీ దగ్గరకు పోయి నాలుగైదు పాతగుడ్డలు తీసుకురా, బిచ్చగాళ్ళకు ఇవ్వాలి!" అనేవాడు.

కొత్తా పాతా అనేతేడా మాధవి! ఎప్పుడూ ఉండదు అపై తనగుడ్డలే అయిను ఇచ్చి పంపి, పైనింతస్తు కిటికి దగ్గిర నిలబడిచూసేది. నలుగురైదుగురు దీనులు సంతోషంతో దీవనలిస్తూ వెళ్ళుతూ ఉండేవారు; వాడి గుడ్డలు లభించినవి.

కోడకలకూపంతో ఉన్న ఇలాంటి చిన్నచిన్న-అత్యావశ్యకాలు మాధవి నిత్యమూ సహిస్తూ ఉండేది ఆమె క్రమంగా వీటి కలవాటు పడింది. ఒక కొత్త జీవం వచ్చి తన నిత్య కార్యకలాపాల్లో చిన్నచిన్న కొత్తఉపద్రవాలు తెచ్చిపెట్టుకున్నదన్న తలంపుకూడా ఆమెకు ఉండేదికాదు. ఇంతేకాదు! ఈకొత్తజీవం కోసం మాధవి ఇపుడు చాలా జాగరూకతతో ఉండవలసివచ్చింది. ప్రతివస్తువూ అతనుఇలా అడిగి తెప్పించుకుంటే మాధవికి సగం శ్రమతగ్గేది. సురేంద్రుడు తనకు కావలసిన వస్తువులేవీ అడగడు. అతనికి కావలసిన వాటినిగురించి ఈమే ఆలోచించవలసిఉండేది. సురేంద్రుడు అన్యమనస్కుడని మొదట ఈమెకు తెలియదు.

టీ చల్లారిపోతున్నా తాగేవాడు కాడు; తినుబండారాలేవీ ముట్టుకునేవాడుకాడు—కుక్క మూతి పెట్టుతూఉండేది. భోజనానికికూర్చున్నపుడు పిండివంటలకూమామూలు భోజనానికీఅట్లే తేడా ఉంచేవాడుకాడు. ప్రక్కకు నెట్టివేసేవాడు. నౌకరువచ్చి—"మాస్టరుగారు పిచ్చివారు! వారికేమీ తెలియదు—ఎప్పుడూ పుస్తకం ముందువేసుకు కూర్చుంటారు!" అనిమాధవికి చెప్పేవాడు.

ప్రజబాబు మధ్యమధ్య ఉద్యోగం విషయమై అడుగుతూ ఉండేవాడు. సురేంద్రుడు అయినట్టూ పోయినట్టూ జవాబులిచ్చేవాడు. తండ్రిగారి దగ్గర విన్నమాటలను బట్టి మాధవి గ్రహించిన దేమంటే ఉద్యోగం కోసం మాస్టరుగారేమీ ప్రయత్నం చేయటంలేదు, ప్రయత్నించాలనే కోరికకూడా ఉన్నట్టు కనబడ్డదు, అతను దొరికినదానికే తృప్తిపడ్డాడు అని.

పది కొట్టగానే స్నానం చేయమని బడదీదగ్గరనుంచి, తాకీదు వచ్చేది. బాగా భుజించకపోతే బడదీదీ తరపున ప్రమీలవచ్చి బతిమాలేది. ఎక్కువ పొద్దుపోయిందాకా చదువుతూ కూర్చుంటే నౌకరువచ్చి లైటు ఆర్పివేసేవాడు. వారిస్తే వినేవాడుకాడు—"బడదీదీకాహుకుమ్!"అనేవాడు.

ఒకరోజున మాధవి నవ్వుతూ—"నాన్నా! ప్రమీల ఎలాంటిదో దాని పంతులు కూడా అలాంటివాడే!" అని తండ్రితోఅన్నది.

"ఎందుకని, తల్లీ?" అన్నాడు ప్రజబాబు.

"ఇద్దరూ పిల్లలే. మన ప్రమీలకు ఏమి తినవలసిందీ,

ఎప్పుడు పండుకోవలసిందీ, ఏది చేయకూడనిదీ ఎలా తెలియదో—అలాగే దానిమాష్టరుకుకూడా ఏమీ తెలియదు. పైగా సమయా సమయాలు గుర్తించకుండా అవీ ఇవీ అడుగుతూ ఉంటాడు—కాస్త జ్ఞానం ఉన్నవాళ్ళెనరూ అలా అడగరు."

వ్రజబాబుకు ఏమీ అర్థంకాలేదు. ముఖంవంక చూస్తూ ఊరుకున్నాడు. మాధవి నవ్వుతూ—"మన అమ్మాయికి ఎప్పుడేది కావాలో తెలుసునా?" అని అడిగింది.

"తెలియదు."

"వేళకాని వేళను ఏదన్నా లేనిది తెచ్చిపెట్టమని హఠం వేస్తుందా?"

"వేస్తుంది."

"మాష్టరుగారుకూడా అంతే!"

"క్రూరవాడుకాస్త పిచ్చివాడిలాగా కనపడుతున్నాడు." అన్నాడు వ్రజబాబు నవ్వుతూ.

"పిచ్చివాడు కాదు, నాన్నా! భాగ్యవంతుల పిల్లవాడిలాగా ఉన్నాడు."

"ఎలా తెలుసుకున్నావు?"అన్నాడు తండ్రి ఆశ్చర్యంతో.

మాధవికి తెలియదు. కాని ఊహించింది. సురేంద్రుడు తనవనేదీ తానుచేసుకునేవాడుకాదు. ఇతర్లమీదనే ఆధారపడి ఉండేవాడు. వాళ్లు చేస్తే చేసినట్టు—లేకపోతే లేదు. ఈస్వభావమే ఈమెదగ్గరపట్టి ఇచ్చింది. ఇది అతని పూర్వ అభ్యాసం కావచ్చని ఈమెఅనుకొన్నది. అతని ఆహారపద్ధతి మాధవిని ఇంకా చకితను చేసింది. ఏపదార్థమూ అతన్ని

ఆకర్షించేదికాదు; దేన్నీ అతను తృప్తిగా భుజించేవాడు కాదు; దేనిమీదా అతనికి అపేక్ష లేదు! వృద్ధనిమాదిరి, వైరాగ్యం, బాలగుణంలాంటి అమాయకత్వం, పిచ్చివాడివలే ఉపేక్ష—తినటానికి ఇస్తే తినేవాడు, లేకపోతే లేదు! ఇది ఈనాటి కేమీ ఆర్ధమయ్యేది కాదు. అందుచేతనే, ఈమె ఈ జిజ్ఞాస సుశిక్షురాలిని ప్రత్యక్షంగా చూడకపోయినా పరోక్షంగా కనిపెట్టి ఉండేది. ప్రత్యక్షంగా చూడకపోవటం ఈమె నిగ్రహపడి కాదు, అవసరం లేకపోవటంచేతనే చూడటంలేదు. అవసరంవచ్చినపుడు సమయాసమయాలు ఫ్రుడవు. వెంటనే 'బడదీదీ' దగ్గరకు కబురు పోతుంది. మాధవి ను దగ్గరకు రమ్మని సంజ్ఞచేసి, "అమాయకుడు!" అని అనుకొంటుండి.

౪

మనోరమ మాధవికి బాల్యసఖి. చాలాదినాలనుంచి ఆమె ఉత్తరానికి మాధవి జవాబివ్వలేదు. అందుకని మనోరమకు చాలా కోపంకూడా వచ్చింది. ఇవ్వాళ మధ్యాహ్నం కాస్త తీరిక చేసుకుని మాధవి ఉత్తరం వ్రాయటానికి కూర్చున్నది. ఇంతలో ప్రమీలవచ్చి—"బడదీదీ!" అని పిలిచింది.

మాధవి తలఎత్తి, "ఏమిటే, ప్రమీలా!" అని అడిగింది.

"మాస్టరుగారి కళ్ళజోడు ఎక్కడోపోయింది, ఒకటివ్వమ్మ," అని అడిగింది.

మాధవి నవ్వుతూ, "నేనిక్కడ కళ్ళజోళ్ల దుకాణం పెట్టుకుకూర్చోలేదని మీమాస్టరుగారితో చెప్పు!" అని అన్నది. ప్రమీల వెళ్ళిపోతూ ఉన్నది. మాధవి మళ్లీ పిలిచి "ఎక్కడికి పోతున్నావు?" అని అడిగింది.

"మాస్టరుగారితో చెప్పటానికి."

"చెప్పనవసరంలేదు. నువ్వుపోయి మేనేజరుగారిని పిలుచుకురా."

మేనేజరు వచ్చినతర్వాత— "మాస్టరుగారి కళ్ళజోడు పోయిందట. మంచిది చూసి ఒకటి తెచ్చిపెట్టండి." అని చెప్పింది.

మేనేజరు వెళ్ళిపోయిన తర్వాత ఉత్తరం పూర్తి చేసింది:

"ప్రమీలకోసం నాన్నగారు ఒకపంతుల్ని కుదిర్చారు. అతన్ని పెద్దవాడూ అనవచ్చు, పసిపిల్లవాడూ అనవచ్చు. ఇంతకుపూర్వం ఎవ్వడూ ఇల్లువదిలినవాడిలా కనపడలేదు. తూర్పూ పడమరా తెలుసుకోలేడు. అతన్ని కని పెట్టుతూ ఉండకపోతే ఒక్కక్షణంకూడా జరగదు. సగం కాలంఅతనికోసమే వినియోగించవలసి వస్తున్నది. నీకింకా ఉత్తరం ఎప్పుడు వ్రాసేది? నువ్విక్కడకు త్వరలో వచ్చేటట్లయితే అవ్యక్తిని చూపిస్తాను. ఇంత అకర్మణ్యుణ్ణి అన్యమనస్కుణ్ణి నువ్వీజన్మలో చూసి ఉండవు! తినటానికి ఇస్తే తింటాడు, లేకపోతే ఉపవాసం ఉంటాడు. ఒక రోజల్లా భోజనం పెట్టకుండా ఉన్నా అతనికి భోంచేసిందీ లేందీ తెలియదు! ఒక్కరోజుకూడా అతనికతను జరు

వుకోలేదు. ఇటువంటివ్యక్తి ఇల్లు ఎందుకు వదిలాడా అని నేను ఆలోచిస్తూ ఉంటాను అతనికి తల్లిదండ్రులుకూడా ఉన్నారని విన్నాను. కాసు మాళ్ళవి పాషాణహృదయాలు కానచ్చును. నాలాంటివాళ్ళైతే ఇటువంటి వ్యక్తిని కను మరుగుకూడా కానిచ్చేవారుకారు!"

మనోరమ తమాషాగా జవాబు వ్రాసింది.

"నీఉత్తరం అందింది. సంగతులు తెలిసినవి. ఇంట్లో ఒక కోతిసృష్టించి నువ్వు దానికి సీతాదేవి సయీవని గ్రహించాను. ఎందుకైనా మంచిది, కొంచెం జాగర్తగా ఉండమని నిన్ను హెచ్చరిస్తున్నాను! ఇంతే.—మనోరమ."

ఉత్తరం చదివేవరకు మాధవి ముఖం కొంచెం ఎర్రబడింది.

"దగ్గమనిషి ఎవరితో సరసమాడాలో కూడా నీకు తెలియదు!" అని వెంటనే జవాబు వ్రాసింది.

* * * *

"ప్రమీలా! మీ మాస్టరుగారి జోడు ఎలాఉన్నది?" అని మాధవి అడిగింది.

"భేషుగ్గా ఉంది!"

"ఎలా తెలుసుకున్నావు?"

"మాస్టరుగారు ఎప్పుడూ ఆజోడు పెట్టుకొనే పుస్తకాలు చదువుతూ ఉంటారు దాన్నిబట్టి తెలుసుకున్నాను."

"వారేమీ అనలేదా?"

"అనలేదు."

"ఒక్కమాటకూడా? బాగున్నది—లేనిది—ఏదీనీ?"

"ఊహూఁ! ఏమీ అనలేదు."

సదాసంతోషంగా ఉండే మాధవి ముఖం ఒక్కక్షణ కాలం మలినమయింది; కాని వెంటనే నవ్వి, "మళ్ళీ పోగొట్టుకోవద్దని మీ మాస్టరుగారితో చెప్పు," అన్నది.

"అలాగే చెప్తాను."

"పో పిచ్చిదానా! ఆలా చెప్పవచ్చా? వారు మనసులో ఏమన్నా అనుకోరూ?"

"అయితే చెప్పవద్దంటావా?"

"వద్దు."

శివచంద్రుడు మాధవి అన్న. ఒకరోజున మాధవి అతన్ని పట్టుకొని, "దాదా! ప్రమీలపంతులు రాత్రింబగళ్లు చదువుతూఉండే దేమిటో నీకు తెలుసునా?" అని అడిగింది.

శివచంద్రుడు బి. ఏ. చదువుతున్నాడు. ప్రమీలకు చదువుచెప్పేరకం పంతుళ్ళంకే అతనికి లెఖ్ఖలేదు—"నాటకాలూ నావెల్లూ చదువుతాడు! ఇంకేమిచదువుతాడు?" అన్నాడు ఉపేక్షగా.

మాధవికి నమ్మకం కలగలేదు. ప్రమీలచేత ఒక పుస్తకం చాటుగా తెప్పించి అన్నకిచ్చి "ఇది నాటకమూ, నావెలూగా కనపడటంలేదే?" అని అన్నది.

పుస్తకం అంతా తిరగవేసి చూచిగా శివచంద్రునికి ఏమీ అర్థంకాలేదు. అదొక లెఖ్ఖల పుస్తకం అని మాత్రం గ్రహించాడు చెల్లెలిదగ్గర గౌరవం పోగొట్టుకోవటం ఏమీ ఇష్టంలేక—"ఇది లెఖ్ఖల పుస్తకం. స్కూళ్లల్లో చిన్న క్లాసులకు చెపుతూ ఉంటారు." అన్నాడు.

మాధవి విషణ్ణవదనంతో, "కాలేజీలో చెప్పేదికాదా?"

అని అడిగింది.

"ఎబ్బే! ఏమాత్రం కాదు."

శివచంద్రుడు అనాటినుంచి వీలైనంతవరకు ఎప్పుడూ సురేంద్రుడికి కనపడే వాడుకాడు. ఏదైనా మాటలసందర్భంలో తనగుట్టు బయటపడితే, తానుకూడా ఉదయం ప్రమీలతోపాటు నోటుబుక్కూ పెన్సిలూ తీసుకొని అతని దగ్గర కూర్చోవలసి వస్తుందేమోనని ఇతని భయం.

కొన్నాళ్ళు గడచిన తర్వాత ఒకనాడు మాధవి—"నాన్నా! నేను కొన్నాళ్ళపాటు కాశీలో ఉంటానస్తాను." అని తండ్రిని అడిగింది.

వ్రజబాబు చిరాకుపడి—"అదెలాగు, తల్లీ! నువ్వు కాశీకిపోతే ఇక్కడ సంసారమెలా?" అన్నాడు.

"నేను మళ్లీ తిరిగివస్తాను. అక్కడే ఉండిపోను!" అన్నది మాధవి నవ్వుతూ.

మాధవి నవ్వుతూనే ఉన్నదికాని తండ్రి కళ్ళవెంట నీరు కారింది. తాను ఇలా మాట్లాడటం అన్యాయమేనని మాధవి గ్రహించి—"కాశీనుంచి వెంటనే తిరిగివస్తాను." అని అన్నది.

"ఐతే పో, తల్లీ! కాని ఈ సంసారం నడవదు."

"నేను లేకపోతే ఈ సంసారమే నడవదా?"

"ఎందుకు నడవదు, తల్లీ? నడుస్తుంది! చుక్కానీ విరిగిపోయిన పడవ నదిలో ఎలా నడుస్తుందో అలానే నడుస్తుంది."

కాని ఈమె కాశీ వెళ్లక తప్పదు. అక్కడ ఈమె విధ

వాడవడుచు కొడుకుతో ఉంటున్నది. వారిని ఒకమాటు చూడాలి.

కాశీ వెళ్లేరోజున ఒక్కొక్కరినీ పిలిచి ఈ కుటుంబభార మంతా వప్పగించింది. ముసలిదాసీని పిలిచి తండ్రినీ, అన్ననూ, ప్రమీలనూ కనిపెట్టి ఉండమని చెప్పింది. కాని మామ్మరు సంగతి ఎవ్వరికీ చెప్పలేదు, మరచిపోయి కాదు, ఇలా చేయవలెననే చేసింది. ఇప్పుడు మాధవికి కొంచెం కోపంగా ఉన్నది. అతనికోసం ఈమె చాలా శ్రమపడింది. కాని అతను నోటితో కాస్త కృతజ్ఞతన్నా తెలువలేదు. అందుకనే మాధవి కాశీవెళ్లి – ఈ అకర్మణ్యుడికి, ఈ పరిపంచానభిజ్ఞుడికి, ఈ ఉదాసీనుడికి – తాను ఒకతె నున్నానని తెలుపుతుంది. కొంచెం కౌతుకం చేసిచూస్తే వచ్చే నష్టమేమిటి? తను లేకపోతే అత నెలా గిడుపుకుంటాడో కాస్త పరీక్షించినంతమాత్రంచేత తల్లక్రిందులయే దేమున్నది? అందుకనే ఈమె సురేంద్రుని విషయమై ఎవ్వరికీ చెప్పి పోలేదు.

సురేంద్రుడు ప్రాబ్లం సాల్వు చేస్తున్నాడు. ప్రమీల వచ్చి, "అక్కయ్య రాత్రి కాశీవెళ్లింది." అని చెప్పింది.

ఈమాట అతని చెవికెక్కలేదు. కాని మూడురోజుల తర్వాత అతనికి కొంచెం వెట్ట తగిలింది—రెండు ఝంటలయినా అతన్ని భోజనానికి లేవమనేవారులేరు. స్నానం చేసిన తరువాత గుడ్డలు మార్చాలంటే ఉతికినవి ఉండేవి కావు. ఫలహారాల పళ్ళెంలో పూర్వంమాదిరిగా వివిధ పదార్థాలు ఉండేవికావు. రాత్రి లైటు ఆర్పటానికి

ఎవ్వరూ వచ్చేవారుకారు; మూడు ఘంటలదాకా చదువుతూ ఉండేవాడు. ఉదయం నిద్ర తెలిసేదికాదు. లేచేవరకు చాలా ప్రొద్దు ఎక్కేది. పగలంతా నిద్రమత్తుగా ఉండేది. శరీరం చాలా బడలిక చెందింది. తనలో ఇన్ని మార్పులు జరిగినాక ఈ కుటుంబంలో కొంత మార్పు జరిగిందని సురేంద్రుడు గ్రహించాడు. ఉక్కగా ఉన్నపుడే ఎవరైనా విసనకర్రకోసం వెతికేది! సురేంద్రుడు పుస్తకంమీది నుంచి దృష్టిమరల్చి—"పద్మిలా! బడదీదీ ఇక్కడలేదుకదూ?" అని అన్నాడు.

"అక్కయ్య కాశీ పోయింది."

"అదే—" అని ఊరకున్నాడు సురేందుడు.

రెండు రోజులున్న తర్వాత — "పద్మిలా! బడదీదీ ఎప్పుడు వస్తుంది?" అని మళ్ళీ అడిగాడు.

"ఒకమాసం ఉన్నాక."

సురేందుడు మళ్లీ చదువులో పడ్డాడు. ఇంకో ఐదు రోజులు గడిచాయి. సురేందుడు పెన్సిలు పుస్తకంలో పెట్టి "పద్మిలా! మాసం గడవటానికి ఇంకా ఎన్నిరోజులున్నాయి? అని అడిగాడు.

"చాలా రోజులు."

సురేందుడు కళ్ళజోడు తీసి అద్దాలు రెండూ తుడిచాడు. తర్వాత పుస్తకం వంకచూస్తూ కూర్చున్నాడు.

మర్నాడు—

"పద్మిలా! నువ్వు బడదీదీకి ఉత్తరం వ్రాశావా?"

"వ్రాశాను."

"త్వరగా రమ్మని వ్రాయలేదా?"

"లేదు."

సురేంద్రుడు నిట్టూర్చి, మెల్లగా "అదే—"అని అన్నాడు.

"మాష్టరుగారూ! బడదీదీకి ఉత్తరం వ్రాస్తే బాగుండదూ?" అని అడిగింది ప్రమీల.

"బాగుంటుంది."

"రమ్మని వ్రాసేదా?"

"వ్రాయి." అన్నాడు సురేంద్రుడు సంతోషంతో.

"మీసంగతి కూడా వ్రాయమంటారా?"

"వ్రాయి."

"వ్రాయి" అని చెప్పటానికి అతనికేమీ సంకోచం లేదు. ఎందుకంటే ఈ ప్రపంచంలోనిరీతి రివాజులేవీ అతనికి తెలియవు. బడదీదీని రమ్మని కోరటం తనకి తగదని అతని కేమాత్రం తెలియదు. ఎవరు లేకపోతే తనకు చాలా కష్టంగాఉంటుందో, ఎవరు లేకపోటంచేత తనకు జరగటంలేదో వారిని రమ్మని వ్రాయటం అతని కేమాత్రం అసంగతంగా తోచలేదు.

ఈ ప్రపంచంలో కుతూహలం లేనివారు సాధారణ జనసమాజానికి కొంచెం ఎడంగాఉంటారు. సామాన్య ప్రజలతో వారు కలసీమెలసీ వుండలేరు. సాధారణుల అభిప్రాయాలతో వీరి అభిప్రాయాలు కలియవు. సురేంద్రునిది కుతూహల స్వభావంకాదు. ఎంతవరకు అవసరమో అంతవరకే తెలుసుకుంటాడు. అదిదాటి, ఇచ్ఛా పూర్వకంగా

ఒక్కమాటకూడా తెలుసుకోడలచదు. అసలు తీరిక కూడా వుండదు. అందునల్లనే, ఇన్నాళ్ళనుంచీ ఈఇంటిలో వుంటూవున్నా బడదీదీ విషయమై అతనికేమీ తెలియదు! ఈ మూడు మాసాలనుంచీ బడదీదీమీదనే భారంవేసి మహాసుఖంగా కాలం వెళ్ళబుచ్చుతున్నాడు; కాని ఆమనిషి ఎలాంటిదని అతనెవ్వరినీ అడగలేదు! ఎంత వయస్సున్నది, ఎంతఎత్తున్నది, ఎలాంటి ఆకారం, ఎలాంటి గుణాలు—అతని కేమీ తెలియవు. తెలుసుకోవాలనే కోరికకూడా లేదు తెలుసుకోవలసిన అవసరం ఉన్నదని కూడా అతను ఎంచలేదు.

అందరూ బడదీదీ అంటారు, తానూ బడదీదీ అంటాడు! అందరూ ఆదరం పొందుతున్నారు, తనూ ఆదరం పొందుతున్నాడు! విశ్వభండారమంతా ఆమెదగ్గర దాచిపెట్టి ఉన్నది; కావలసినవారెల్లా తీసుకొంటున్నారు, సురేంద్రుడుకూడా తీసుకొంటున్నాడు! అందులో ఆశ్చర్యపడవలసిన విషయమేమున్నది ? మేఘాలపని, వర్షించటం; బడదీదీ పని ఆదరాభిమానాలు చూపటం! వర్షంకురిసేటప్పుడు చేయిచాచినవారికెల్లా జలం లభిస్తుంది; బడదీదీ ముందు చేయి చాచిన వారికెల్లా ఈప్సితపదార్థం లభిస్తుంది! మేఘాల మాదిరిగా ఆమెకూడా అంధ–ఆకాంక్షాహీన!

స్థూలంగా ఆమెను గురించి సురేంద్రుడిలానే అభిప్రాయపడ్డాడు. ఈఅభిప్రాయం అతనికి వచ్చినవుడే పడిపోయింది, ఇప్పటివరకూ మారలేదు. ఆమె కాళీ వెళ్లినప్పటినుంచీ "బడదీదీ" లేనిదీ తనకొక క్షణంకూడా గడవ

దని అతను నిశ్చయించుకొన్నాడు.

సురేంద్రుడు ఇంటివద్ద ఉండేటప్పుడు తల్లినీ తండ్రినీ మాత్రమే ఎరుగును వాళ్ళకర్తవ్య మేమిటోకూడా తెలుసును. బడదీకి అని వేరుగా అతనెవర్నీ ఎరగడు. ఇక్కడకు వచ్చినతర్వాత బడదీదీ అంటే ఇలాఉంటుందని భావించాడు. మనిషిని అతను చూడలేదు—కాబట్టి ఆమెను ఎరగడు—పేరుతెలుసును—కాబట్టి పేరును గుర్తించగలడు. మనిషితో అతనికి అవసరంలేదు—పేరే అతనికి కావలసింది!

ఆరాధకులు ఇష్టదేవతను చూడకపోయినప్పటికీ, పేరు మాత్రం ప్రాసుకుని, కష్టనష్టాల్లో ఆపేరు ముందు తమ హృదయాన్ని విప్పుతారు; మోకరించి కరుణాభిక్ష యాచిస్తారు; కన్నీరు తుడుచుకొని తోన్యదృక్కులతో ఎవరినో చూడదలచుకొంటారు; కాని ఏమీ కనబడదు—అస్పష్ట జిహ్వాతో అస్ఫుటంగా ఏదో ఉచ్చరిస్తారు! దుఃఖితుడైన సురేంద్రుడుకూడా ఇవుడలాగే ఉచ్చరించాడు—"బడదీదీ!"

※

ఇంకా సూర్యోదయం కాలేదు. తూర్పుదిక్కు ఎర్రపడింది. ప్రమీల వచ్చి నిద్రపోతూ ఉన్న సురేంద్రుని మెడ చేతులతో చుట్టి—"మాష్టరుగారూ!" అని పిలిచింది.

సురేంద్రుడు నిద్రమత్తుతో కళ్లను కొద్దిగా తెరచి, "ఏమిటి, ప్రమీలా?" అని అడిగాడు.

"బడదీదీ వచ్చింది."

సురేంద్రుడు లేచి ప్రమీల చేయి పట్టుకొని- "పద, చూచివద్దాము," అన్నాడు.

చూడాలనే ఈ కోరిక అతని మనస్సులో ఎలా కలిగిందో చెప్పలేము. ఇన్నాళ్లతర్వాత అతను ప్రమీల చేయిపట్టుకొని కళ్లు తుడుచుకొంటూ లోపలికి ఎందుకు వెళ్లాడోకూడా అర్థంకాదు. ఎలాఅయినా కానీండి అతను మాత్రం మెల్లెల్లిక్కి మాధవి గదిముందుకువెళ్లి- "బడదీదీ!" అని పిలిచాడు.

మాధవి అన్యమనస్కంగా ఏదో పనిచూచుకుంటూ ఉన్నది- "ఏమిటి, చెల్లీ?" అని ప్రమీలను అడిగింది.

"మాష్టరుగారు—"

అప్పటికి ఇద్దరూ లోపలికి వచ్చేశారు. మాధవి తత్తర పాటుతో లేచి తలమీదకు ముసుగులాక్కుని ఒకమూలకు పోయి నిలబడింది.

సురేం— "నీ మూలాన చాలా కష్టం—"

మాధవి ముసుగులోనే, సిగ్గుపడి నాలుక కొరుక్కుని "ఛీ, ఛీ" అనుకొన్నది.

"నీవు వెళ్లిపోయినాక—"

"ఎంతసిగ్గు!" అని మాధవి మనస్సులో అనుకొని, "ప్రమీలా, మాష్టరుగారిని బయటకు పొమ్మని చెప్పు," అన్నది మెల్లగా.

ప్రమీల చిన్నదైనప్పటికీ చేసింది మంచిపని కాదని అక్కయ్య ప్రవర్తనను బట్టి గ్రహించి, "పదండి, మాష్టరుగారూ," అన్నది.

సురేంద్రుడు కాసేపు ప్రతిభుడై ఆలాగే నిలబడి తర్వాత, "పద" అని అన్నాడు.

ఎక్కువమాట్లాడటం అతనిచేత కాదు. ఎక్కువ చెప్పాలనికూడా లేదు అతనికి. పగలంతా మేఘాలు సూర్యుని కప్పివుంచే, అందరూ అతన్నే చూడాలని ఎందుకు అనుకుంటారో ఒక్క క్షణంకూడా సూర్యుని మనం చూడకూడదనీ, చూస్తే కళ్ళకు బాధగా వుంటుందనీ ఎలాతల చరో అలాగే, ఒకమాసం మేఘాలచాటునవున్న ప్రథమ సూర్యోదయాన్ని సురేంద్రుడుకూడా మహా ఆనందంతో చూచి పోయాడు. దాని పరిణామాన్ని గురించి అతను ఆలోచించనే లేదు

ఆ రోజునుంచీ అతనికి కొంచెం ఆదరం తగ్గింది. మాధవి కొంచెం సిగ్గుపడుతూ ఉండేది. బిందూ ఒకనాడు ఈ ప్రసంగం ఎత్తి మాధవిని కాస్త గేలికూడా చేసింది. సురేంద్రుడు చాలా చిన్నపోయినాడు. బడదీది అసీమ భండారము నసీమమైందని కూడా గ్రహించాడు. సోదరీ ప్రేమ ఇపు డీతనిదాకా రావటంలేదు. కొంచెం దూరం నుంచే తిరిగిపోతున్నది.

ఒకరోజున ప్రమీలను—"ప్రమీలా! నామీద బడదీదీకి కోపంగా ఉన్నది కాదూ?" అని అడిగాడు.

"ఆఁ."

"ఎందుకు?"

"మీరు ఇంట్లోకి ఆలా ఎందుకు వెళ్లారు?"

"పోకూడదు కదూ?"

"పోవచ్చా మరి? అక్కయ్యకు చాలా కోపంగాఉంది''

సురేందు(డు పుస్తకం మూసివేసి—"అదే" అని అనుకున్నాడు.

ఒకనాటి మధ్యాహ్నం జోరున వర్షం కురుస్తూఉన్నది. ప్రజబాబు రెండురోజులనుంచి ఇక్కడలేడు—జమీందారీ చూడటానికి వెళ్లాడు. మాధవికి చేతిలో పనిలేదు. ప్రమీల చాలా గోలచేస్తూ ఉన్నది. మాధవి ప్రమీలను పిలిచి—"నీపుస్తకాలు తీసుకురా, ఏమిచదువుతున్నావో ఒక మాటు చూస్తాను," అని అన్నది.

ప్రమీల కొయ్యబారిపోయింది. మాధవి మళ్ళీ "తీసుకురా!" అని గద్దించింది.

"రాత్రికి తెస్తాను, అక్కయ్యా!"

"కాదు. ఇప్పుడే తీసుకురా."

చాలా అయిష్టంతో ప్రమీల పుస్తకాలు తీసుకువచ్చి "మాస్టరుగారు చదువు చెప్పటంలేదు. ఎప్పుడూ వారే చదువుకుంటారు," అని అన్నది.

మాధవి కొన్ని ప్రశ్నలు అడిగింది. సమాధానాలు లేవు. మాష్టరుగారు చదువు చెప్పనిమాట నిజమేనని గ్రహించింది. పైగా అదివరకున్న చదువుకూడా, ఈ పంతుల్ని పెట్టిన నాలుగు మాసాలలో మరచిపోయింది. మాధవి విసుక్కుని బిందూను పిలిచి "బిందూ! ఇన్నాళ్ళు నుంచీ ప్రమీలకు చదువెందుకు చెప్పటంలేదో మాష్టరు గారిని పోయి అడిగిరా," అని పంపింది.

బిందు అడగటానికి వెళ్ళినప్పుడు మాష్టరు ప్రాబ్లము

సాల్యూ చేస్తున్నాడు.

"మాష్టరుగారూ! మీరు చిన్నమ్మాయికి చదువు ఎందుకు చెప్పటంలేదో, బడదీదీ అడిగి రమ్మన్నది?" అని బిందూ అన్నది.

మాష్టరుగారు వినిపించుకోలేదు. ఈతఫా బిందూ ఇంకా బిగ్గరగా—"మాష్టరుగారూ!" అని పిలిచింది.

"ఏమిటి?"

"బడదీదీ అడిగి రమ్మన్నది—"

"ఏమి అడిగి రమ్మన్నది?"

"చిన్నమ్మాయికి చదువెందుకు చెప్పటంలేదని?"

"బాగా ఉండటం లేదు," అని అన్యమనస్కంగా జవాబిచ్చాడు.

బిందూ ఈమాటలకు ఇంకాకాస్త మసాళాకలిపి మాధవికి అంటించింది. మాధవికి కోపంవచ్చింది. ఆమె వెంటనే కిందికి దిగివచ్చి తలుపుచాటున ఉండి, బిందూచేత అడిగించింది:

"చెల్లికి చదువెందుకు చెప్పటంలేదు?"

ఈప్రశ్నే రెండుమూడుసార్లు అడిగినతర్వాత సురేంద్రుడు—"నావల్లకాదు!" అన్నాడు.

సమాధానంలో మాధవికి తలబిరుసుతనం కనిపించింది. "వల్లకాకపోతే, ఇక్కడ ఎందుకోసం ఉంటున్నారు?" అని అడిగించింది.

"ఉండకపోతే ఎక్కడకు పోయేది?"

"మరి చదువెందుకు చెప్పరు?"

సురేంద్రునికి ఇప్పుడే కాస్త చైతన్యం కలిగింది. బిందూ వంకకు తిరిగి—"ఏమిటి నువ్వో అడిగేది?" అని అడిగాడు.

బిందు ఇంతసేపటినుంచి చెప్పిందే మళ్ళా ఇంకోమాటు చెప్పింది.

"రోజూ చదువుకుంటున్నదిగా!" అని సురేంద్రుడు అన్నాడు.

"చదువుకుంటున్నది! కాని మీరెందుకు చెప్పటంలేదు?"

"ఊహు. నాకు తీరికలేదు."

"మరి ఈఇంట్లో ఉండటందేనికి?"

సురేంద్రుడుకూడా ఈసంగతే ఆలోచిస్తున్నాడు.

"మీరిక చదువు చెప్పరా?"

"ఊహు! చదువు చెప్పటం అంటే నాకు బాగుండదు."

మాధవి లోపలనుంచి—"అడుగు, బిందూ! చదువు చెప్పుతున్నా ననే నెపంతో ఇన్నాళ్ళ నుంచీ ఎందుకున్నారో?" అని అన్నది.

బిందు అదే అడిగింది.

ఇది వినేవరకు సురేంద్రుని ప్రాబ్లములజాలం ఒక్కసారిగా తుత్తునియలై పోయింది. కొంచెం దుఃఖంకూడా కలిగింది. కాసేపు ఆలోచించి, "అదే చాలా పొరపాటయింది," అన్నాడు.

"ఈ నాలుగు మాసాలనుంచీ పొరపాటేనా?"

"ఆ, అలానే కనపడుతున్నది. చదువుసంగతి నాకు జ్ఞాపకమే రాలేదు."

మర్నాడు ప్రమీల చదవటానికి రాలేదు. ఈ సంగతి

సురేంద్రుడు గమనించలేదు. ఆమర్నాడుకూడా ప్రమీల రాలేదు ఆనాడుకూడా అంతే. మూడోనాడు ప్రమీల రాకపోవటం చూసి, ప్రమీలను పిలుచుకురమ్మని ఒక నౌకరుతో చెప్పాడు.

నౌకరు లోపలనుంచి తిరిగివచ్చి, "చిన్నమ్మాయిగారు ఇక్కడ దగ్గర చదవరంట," అన్నాడు.

"మరి ఎవరిదగ్గర చదువుతుంది?"

"ఇంగ్లీషుమాస్టరు వస్తాడు," అని నౌకరు తన బుద్ధినంతా వినియోగించి జవాబిచ్చాడు.

అప్పుడు తొమ్మిది ఘంటలై ఉంటుంది సురేంద్రుడు కొంచెంసేపు ఆలోచించి, రెండుమూడు పుస్తకాలు చంకను పెట్టుకుని లేచి నిలబడ్డాడు. కళ్ళజోడు కేసులో పెట్టి టేబిలు మీద ఉంచి మెల్లగా బయలుదేరాడు.

"మాస్టరుగారూ! ఈవేళటప్పుడు ఎక్కడికండీ పోతున్నారు?" అని నౌకరు అడిగాడు.

"బడదీదీతో చెప్పు, నేను పోతున్నానని."

"మళ్ళీ రారా?"

సురేంద్రుడు ఈమాట వినలేదు. జవాబివ్వకుండా తలవాకిలి దాటి వెళ్ళిపోయాడు.

రెండుఘంటలయినా సురేంద్రుడు తిరిగిరాలేదు. అప్పుడు నౌకరు పోయి మాధవితో మాస్టరుగారు వెళ్ళిపోయారని చెప్పాడు.

"ఎక్కడకు వెళ్ళిపోయారు?"

"అసంగతి తెలియదు. తొమ్మిదిఘంటలకు వెళ్ళిపో

యారు. పోబోయేటప్పుడు నేను వెళ్ళుతున్నానని బడదీదీతో చెప్పు, అని వెళ్లిపోయారు.''

''అదేమిటిరా! భోంచేయకుండానే వెళ్ళిపోయారా?'' అని కొంచెం ఉద్రేకంతో అడిగింది. తర్వాత ఆమె సురేంద్రుని గదిలోకి వచ్చి చూసింది. వస్తువులు ఎక్కడివి అక్కడే ఉన్నవి. కళ్ళజోడుకూడా టేబిల్ మీద వుంది. కొన్ని పుస్తకాలుమాత్రం లేవు.

పొద్దు కుంకింది. సురేంద్రుడు రాలేదు. మర్నాడు ఇద్దరు నౌకర్లను పిలిచి—''మాస్టరుగారిని గనక వెతికి తీసుకువస్తే మీకు పదిరూపాయలు బహుమానం ఇస్తాను'' అని మాధవి చెప్పింది.

బహుమానానికి ఆశపడి నౌకర్లు పరుగెత్తారు. కాని సాయంకాలం నిరాశతో తిరిగివచ్చి జాడ ఏమీ చిక్కలేదని చెప్పారు.

''బడదీదీ! మాస్టరుగారు వెళ్ళిపోయింది ఎందుకు?'' అని ప్రమీల ఏడుస్తూ అడిగింది.

మాధవి ప్రమీలను—''ఏడవబోకు, బయటకుపో!'' అని అవతలకు పంపింది.

రెండు మూడు రోజులు గడిచాయి. రోజులు గడిచిన కొద్దీ మాధవి ఉద్విగ్నతకూడా హెచ్చింది.

''బడదీదీ! అతనికోసం ఎందుకింత వెతకటం? కలకత్తాలో ఇక మాస్టర్లే దొరకరా?'' అని ఒకనాడు బిందు అడిగింది.

''ఛీ, అవతలికి! చేతులో దమ్మిడీలేకుండా ఇలు

వదలి పెట్టపోతే, నువ్వు అతనికోసం ఎందుకింత వెదకటం అంటావా ?" అని మాధవి చాలాకోపంతో అన్నది.

"అతనిదగ్గర దమ్మిడీకూడా లేదని మీ కెట్లా తెలుసును ?"

"ఆసంగతి నాకు తెలుసు ! కాని, నీకీ అనవసరప్రసంగ మంతా ఎందుకు ?"

బిందు మాట్లాడకుండా వెళ్ళిపోయింది. వారంరోజులు గడిచాయి, కాని సురేంద్రుడు తిరిగి రాలేదు. మాధవి ఒకవిధంగా అన్నపానాదులు వదిలివేసింది. సురేంద్రుడు ఉపవాసాలు చేస్తున్నాడని ఆమె అనుకొనేది. ఇంటిలోని వస్తువే అడిగి తినలేనివాడు ఇతర్లను యాచించగలడా ? సురేంద్రునిదగ్గర కొని తినేటందుకు డబ్బూ, బిచ్చమెత్తే టందుకు తెలివితేటలూ లేవని ఆమెకు పెద్ద నమ్మకం. పోతే, అతను ఆసహాయస్థితిలో ఏదన్నా ఫుట్ పాత్ మీద కూర్చుని చిన్నపిల్లవాడివలె ఏడుస్తూనైనా ఉండాలి, లేదా ఏ చెట్టుకిందనైనా పుస్తకాలు తలకిందపెట్టుకొని నిద్రపోతూనైనా ఉండాలి.

వ్రజబాబు తిరిగి ఇంటికి వచ్చినాక ఈసంగతంతా విని "చేసింది మంచివని కాము, తల్లీ!" అని తనఅభిప్రాయాన్ని వ్యక్తపరిచాడు.

మాధవి చాలాకష్టంతో కన్నీరు ఆపుకొన్నది.

* * * *

ఇటు సురేంద్రుడు ఊరక రోడ్లపొట తిరుగుతూ ఉన్నాడు. మూడురోజులనుంచీ ఏమీ తినలేదు. పైపు

నీళ్ళకు పైసా ఇవ్వనక్కరలేదు. ఆకలి అయినప్పుడల్లా అవే కడుపునిండా తాగేవాడు. ఒకనాటిరాత్రి క్లాంత దేహంతో కాళీఘాటుకు పోతూన్నాడు—అక్కడ భోజనం దొరుకుతుందని ఎవరో చెప్పారు. చీకటిరాత్రి. పైగా మేఘాలు దట్టంగా కమ్మి ఉన్నవి. చౌరంగీదగ్గర మలుపు తిరుగుతూఉండగా ఒక గుర్రపు బగ్గీవచ్చి అతనిమీద పడింది. సైసు గుర్రాలను ఏదోవిధంగా ఆపాడు. సురేంద్రునికి, ప్రాణం పోలేదు కాని రొమ్ముమీదా పక్కఎముకలో చెడ్డదెబ్బ తగిలింది. స్పృహతప్పి పడిపోయాడు. పోలీసులు అతన్ని బండి ఎక్కించి ఆస్పత్రిలో చేర్చారు. మూడు నాలుగు రోజులవరకూ చైతన్యం లేకుండానే ఉన్నాడు. నాలుగవనాటిరాత్రి కళ్లు తెరచి—"బడదీదీ!" అని పిలిచాడు.

ఆవాళ నైట్‌డ్యూటీ ఒక కాలేజీ కుర్రవాడు. మాట వినగానే దగ్గరికి వచ్చి నిలబడ్డాడు. సురేంద్రుడు మళ్ళీ—"బడదీదీ!" అన్నాడు.

"రేపు ఉదయం వస్తుంది," అన్నాడు స్టూడెంటు.

మర్నాడు సురేంద్రుడు ఇంకా తెలివిగా ఉన్నాడు. కాని బడదీదీ పేరు ఎత్తలేదు. ఆవాళ పగలంతా జ్వరంతో బాధపడి, సాయంత్రం ఒకడిని—"నేను ఆస్పత్రిలో ఉన్నానా?" అని అడిగాడు.

"ఆఁ."

"ఎందుకూ?"

"బండికింద పడ్డారు."

"బత్తుకుతానసే లశ్‌ఉన్నదా?"

"తప్పకుండా."

వసునాము మొసటి విద్యార్థి సురేంద్రుని దగ్గరికివచ్చి- "మీకిక్కడ ఎవరన్నా ఆత్మీయులున్నారా?" అని అడిగాడు.

"ఎవరూ లేరు."

"మరి ఆరాత్రి బడదీనీ అని పిలిచారు, ఎవర్ని? ఆమె ఇక్కడలేదా?"

"ఉన్నది, కాని ఆమె రాలేదు. మా తండ్రికి కబురు చేయగలరా?"

"ఆ."

సురేంద్రుడు తండ్రిచిరునామా చెప్పాడు. ఆవిద్యార్థి ఆవేళనే ఉత్తరం వ్రాసివేశాడు. తర్వాత బడదీదీ సంగతి తెలుసుకోవాలని, "ఇక్కడకు, రాదలచుకొంటే స్త్రీలు కూడా రావచ్చు. మేము ప్రత్యేకపు ఏర్పాట్లు చేస్తాము. మీ అక్కయ్య చిరునామా చెప్పండి, కబురు చేస్తాను," అని మళ్ళీ అడిగాడు.

కొంచెం సేపు ఆలోచించి సురేంద్రుడు వ్రజబాబు చిరునామా చెప్పాడు.

"మేము ఉండేది, వ్రజబాబుఇంటికే దగ్గరగానే. ఇవ్వాళ నిస్థితి అంతా వారికి తెలుపుతాను. రాదలచుకొంటే చూడటానికి రావచ్చు."

సురేందుడు ఏమీ మాట్లాడలేదు. బడదీదీ రావటం అసంభవం అని మనస్సులో అనుకొన్నాడు. విద్యార్థి

దయాపరవశుడై వ్రజబాబుకు ఈ సంగతంతా చెప్పాడు. వ్రజబాబు చకితుడై, "జీవిస్తాడా?" అని అడిగాడు.

"తప్పకుండా జీవిస్తాడు."

వ్రజబాబు ఇంట్లోకి వెళ్లి కుమార్తెతో– "మాధవీ! నేను అనుకొన్నంతా అయింది! సురేందుడు బండికిందపడి ఆస్పత్రిలో ఉన్నాడు."

మాధవి శరీరం ఒక్కసారిగా ఝల్లుమన్నది.

"నీవేరు పెట్టికాబోలు బడదీది అని పిలిచాడట. నీవు చూడటానికి పోతావా?"

ఈ సమయంలోనే వ్రక్కగదిలో పరిమాలదేవో గట్టున పడవేసింది. మాధవి అటు పరుగెత్తింది. చాలాసేపటికి తిరిగివచ్చి, "నువు చూసిరా, నాన్నా నేను రాలేను!" అని అన్నది.

వ్రజబాబు ఖేదంతో కూడిన నవ్వు నవ్వి– "వాడు అడవి జంతువు! ఆలాంటి వాడి మీదనా నీ కోపం?" అన్నాడు.

మాధవి మాట్లాడలేదు. వ్రజబాబు ఒక్కడే సురేంద్రుని చూడబోయాడు. చూసి చాలా విచారపడి, "సురేన్, ఖితల్లిదండ్రులకు కబురుచేస్తే బాగుండదూ?" అన్నాడు.

"కబురు చేశారు," అన్నాడు సురేందుడు.

"భయమేమీలేదు. వారురాగానే నేను ఏదో ఒక బందోబస్తు చేస్తాను!" అని వ్రజబాబు, వారి ఆర్థికపరిస్థితులుఆలోచించి, "అంతకన్న వారిచిరునామా చెప్పు. వారు రావటానికేమీ ఆటంకాలు లేకుండా చేస్తాను," అన్నాడు.

సురేంద్రునికి ఈమాట ఏమీ అర్థం కాలేదు, "నాన్న వస్తాడు. ఇంకా ఆటంకా లేమున్నవి ?" అన్నాడు.

వ్రజబాబు ఇంటికి వచ్చి ఈసంగతంతా మాధవికి చెప్పాడు. అప్పటినుంచి సురేంద్రుని చూడటానికి రోజుకు ఒక మాటయినా పోతూ ఉండేవాడు. అతనిమీద వ్రజబాబుకు ప్రేమకూడా జనించింది. ఒకరోజున అప్పటినుంచి తిరిగివచ్చి, "మాధవీ, నువ్వు చెప్పింది నిజమే! సురేంద్రుని తండ్రి ధనవంతుడు." అని అన్నాడు.

"ఎలా తెలిసింది?" అని మాధవి ఉత్సుకతతో అడిగింది.

"వాళ్ళతండ్రి గొప్ప వకీలు. నిన్నరాత్రి వచ్చాడు."

మాధవి మౌనం వహించింది.

"సురేంద్రుడు ఇంటినుంచి పారిపోయి వచ్చాడు!" అన్నాడు వ్రజబాబు.

"ఎందుకు ?"

"వాళ్ళ తండ్రితో ఇవ్వాళ మాట్లాడాను. ఆయనే ఇదంతా చెప్పాడు. సురేంద్రుడు ఈయేడే అలహాబాదు విశ్వవిద్యాయలలోకెల్లా ఫస్టున యం. ఏ ప్యాసయాడట. విదేశాలకు పోవాలంటే కుర్రవాడు అన్యమనస్కుడని పంపలేదట. అందుకని అలిగి పారిపోయి వచ్చాడు. పంపక పోవటంకూడా మంచిదే అయింది! ఇంకా కీసుకుపోతాడట."

నిశ్వాసం బిగపట్టి, పొర్లుకొచ్చే కన్నీటిని ఆపుకొని, "అదేమంచిది!" అన్నది మాధవి.

౬

సురేంద్రుడు వెళ్ళిపోయి ఆరుమాసాలు అయింది. ఈ మధ్య ఒకమాటు మాత్రమే మాధవి మనోరమకు ఉత్తరం వ్రాసింది. మళ్ళీ వ్రాయలేదు.

దసరా పండుగకు మనోరమ తండ్రిగారింటికి వచ్చిన పుడు మాధవి దగ్గరకువచ్చి "ఏదీ, నీకోతినిచూపి..." అని పట్టుపట్టి కూర్చున్నది.

మాధవి నవ్వి "కోతి ఎక్కడ దొరుకుతుందే!" అన్నది.

"నువ్వు పెంచితివిగా!"

"ఎప్పుడూ?"

మనోరమ నవ్వును ఆపుకొని "అప్పుడే మరచిపోయావా? అతడు నిన్ను తప్ప ఇంకెవ్వరినీ ఎరగడుకదూ?" అన్నది.

మాధవి ఇది చాలాసేపటికిగాని గ్రహించలేదు. గ్రహించిన విధంగానే ఆమె ముఖంకూడా క్రమంగా వివర్ణమయింది. కాని ఏమీ తొణకకుండా—"ఓ, అతని సంగతా? అతనంతట అతనే వెళ్ళిపోయాడుగా!" అన్నది.

"ఇలాంటి చక్కని పాదాలు ఎలా వదిలి పోయాడే!"

మాధవి ముఖము ప్రక్కకు తిప్పుకున్నది; మాట్లాడలేదు! మనోరమ ఆదరంతో ఆమెముఖం ఈవలికి తిప్పి సరసం ఆడబోయింది. మాధవి కళ్ళు వెంట నీరుకారుతూ ఉన్నది.—"ఇదేమిటి, మాధవీ!" అని ఆశ్చర్యంతోఅన్నది.

మాధవి ఇక సంబాళించుకో లేకపోయింది. కళ్ళమీద చెరగు పెట్టుకుని ఏడ్చింది.

మనోరమ విస్మయానికి హద్దు లేదు. ఏమి అనాలో కూడా ఆమెకు తోచలేదు. కొంతసేపు అలానే ఏడవనిచ్చింది. తర్వాత ముఖంమీదనుంచి బలవంతాన ముసుగుతీసి—"మామూలు సరసంకూడా సహించలేవా, చెల్లీ!" అన్నది చాలా విచారంతో.

"నేను విధవను, దీదీ!" అన్నది మాధవి కళ్లు తుడుచుకొంటూ.

తర్వాత ఇద్దరూ కాసేపు నిశ్శబ్దంగా కూర్చున్నారు. ఇద్దరూ నీరవంగా ఏడుస్తున్నారు. మాధవి దుఃఖం చూచి మనోరమ ఏడుస్తున్నది; పాపం ఆమె విధవ అని! కాని మాధవి ఏడ్చేకారణం వేరు—తనను అర్థంచేసుకోకుండా—"అతడు నిన్నుతప్ప ఇంకెవ్వరినీ ఎరగడుకదూ?" అని సరస మాడిందని. ఈమాట సత్యమని ఆమెకు తెలుసు!

"కాని చేసినపని మంచిది కాదు!" అన్నది మనోరమ చాలాసేపు ఉన్నాక.

"ఏపని?"

"అదికూడా చెప్పాలా, చెల్లి? నేనంతా గ్రహించాను!"

ఈ ఆరుమాసాలనుంచీ ఏవిషయాన్నయితే మాధవి ప్రాణప్రదంగా దాచుకు వస్తున్నదో, దాన్ని మనోరమ దగ్గర దాచలేకపోయింది. పట్టుపడి, ముఖం చెరగుతో కప్పుకొని పసిపిల్లవలె ఏడువ నారంభించింది.

"కాని వెళ్ళింది ఎందుకు?"—చివరకు మనోరమ

అడిగింది.

"నేనే వెళ్ళిపోమ్మన్నాను."

"మంచివని చేశావు— బుద్ధిమంతురాలివి!"

మనోరమ ఏమీ గ్రహించలేదని మాధవి తెలుసుకున్నది. అందుకని సంగతులన్నీ ఒక్కటొక్కటిగా చెప్పి "కాని అతను బ్రతక్కపోతే నాకు పిచ్చి ఎక్కేదనుకుంటాను!" అన్నది.

"ఇప్పుడు అంతకంటే ఏమి తరుగు!" అని మనోరమ మనస్సులో అనుకొన్నది. ఆరోజున మనోరమ చాలా విచారంతో ఇంటికి తిరిగి వచ్చింది! ఆరాత్రే కలం కాయితం తీసుకుని భర్తకు జాబు వ్రాసింది:

"స్త్రీలను విశ్వసించకూడదని మీరు చెప్పిన మాటలు యథార్థము. ఇవ్వాళ నేను కూడా అదే చెప్పుతున్నాను; ఎందుకంటే మాధవి నాకు నేర్పింది. నేను ఆమెను బాల్యంనుంచీ ఎరుగుదును. ఆమెమీద తప్పు వేయాలనే కోరిక నాకు సుతరామూ లేదు. ఈతప్పంతా స్త్రీజాతిమీద వేస్తున్నాను—విధాతమీద వేస్తున్నాను! అతగాడు, ఇంతకోమలమైన, జలమువంటి ద్రవపదార్థముతో నారీ హృదయాన్ని ఎందుకు సృష్టించాడు? ఇంత ప్రేమను చేర్చి ఈహృదయాన్ని ఎందుకు పోతపోశాడు? ఈ హృదయాల్ని ఇంకా కొంచెం కఠినంగా నిర్మించమని అతగాణ్ణి ప్రార్థిస్తున్నాను. ఇక మిమ్మల్ని ప్రార్థించేది ఏమంటే— మీపాదాలమీద తలపెట్టి మీ ముఖంవంక చూస్తూ చనిపోనిమ్మని! మాధవిని చూస్తే

నాకు భయంవేస్తున్నది. ఆమె నా ఆబాల్య విశ్వాసాలన్ని టినీ తారుమారు చేసింది. నన్నుకూడా మీరు ఎక్కువగా విశ్వసించవద్దు—త్వరగా వచ్చి తీసుకుపొండి—"

ఆమెభర్త ఇలా జవాబు వ్రాశాడు:

"రూపమున్నవారు చూపెడతారు; గుణాలున్నవారు పెల్లడిస్తారు; హృదయంలో ప్రేమ ఉన్నవారే ప్రేమించటం ఎరుగుదురు—ప్రేమిస్తారు కూడా! మాధవీలత రసాల వృక్షాన్ని ఆశ్రయించటం ప్రపంచధర్మం—దానికి నీవూ నేనూ ఏమిచేయగలం? నేను నిన్ను బాగా విశ్వసిస్తున్నాను. అందుకోసం నీవేమీ చింతపడవద్దు."

మనోరమ భర్త ఉత్తరం హృదయానికి హత్తుకొని, మనస్సులో వారి పాదాలనుద్దేశించి నమస్కరించింది. తర్వాత మళ్ళీ ఉత్తరం వ్రాసింది;

"మాధవి మందభాగిని. విధవలు చేయకూడని పని చేసింది!"

ఉత్తరం చదువుకొని మనోరమ భర్త లోలోన నవ్వుకొని కౌతుకంగా జవాబు వ్రాశాడు:

"మాధవి మందభాగినే, అందుకు సందేహం లేదు. కారణం, విధవ అయి కూడా మనస్సులో ఇంకొకర్ని ప్రేమించింది. మీసవతల హక్కుల్లో జోక్యం కలిగించుకొంటున్నది—నీవు కోపించవలసిన విషయమే! నేను బ్రతికి ఉన్నంత కాలం నీకేచింతా లేదు. నీకున్న సహపాయాలేమీ వదులుకోవద్దు; ఈసమయంలోనే తీవ్రంగా ఇంకొకరిని ప్రేమించు. కాని మనోరమా! నీవు నాకేమీ ఆశ్చర్యం

కలిగించ లేదంటే నమ్మం. ఒకచోట నేనొక లతను చూశాను. అది ఒక మైలు దూరం భూమిమీద పాకి దివర్ల చెట్టును ఆధారం చేసుకొని పైకి ఎక్కింది. ఇప్పుడు దానిన ఎన్నో ఆకులు, ఎన్నో పువ్వులు! నీవు ఇక్కడకు రాగానే మనమిద్దరం పోయి ఒకమాటు చూచి వద్దాము."

మనోరమ కోపంతో దీనికి జవాబివ్వలేదు.

మాధవినిముఖం కొంచెం వాడిపోయింది. ఎల్లప్పుడూ సంతోషంగా ఉండేముఖం కొంచెం గంభీరమయింది. పనిపాటల్లో ఒక క్రమపద్ధతిలేదు. అశ్రద్ధ హెచ్చింది. ఆమె పూర్వంవలెనే అందరిమీదా ఆత్మీయత చూపిస్తున్నది. నిజం చెప్పాలిసివస్తే ఇంకా కొంచెం పెంచిందికూడా. కాని ప్రతివిషయమూ పూర్వంమాదిరిగా జ్ఞాపకం ఉండటం లేదు; మధ్యమధ్య మరపుకూడా ఉండేది.

ఇప్పుడుకూడా ఆమెను అందరూ 'బడదీదీ' అనే అంటున్నారు. ఇప్పుడుకూడా అందరూ ఆ కల్పతరువుకంకే చూస్తున్నారు. చేయిచాస్తున్నారు—అభీష్టఫలం పొందుతున్నారు. కాని ఆచెట్టు వెనకటిమాదిరి తేజోవంతంగా లేదు. కాస్తె ప్రపంచానుభవంకల స్నిగ్ధులు ఆచెట్టు ఎండి పోతుం దేమో నని కూడా అప్పు డప్పుడూ సందేహించేవారు.

మనోరమ రోజూ వస్తూనే ఉన్నది. ఇతరవిషయాలు అనేకం మాట్లాడేవారు; కాని ఈవిషయం తలపెట్టేవారే కాదు. ఈవిషయం ఎత్తితే మాధవికి కష్టంగా ఉంటుందని మనోరమకు తెలుసును. అందుచేత ఈవిషయాన్ని కది

లించకుండా ఉండటమే మంచిదని ఆమె భావించేది. మంద భాగిని, ఈవిషయం ఎంత త్వరగా మరిచిపోతే ఆమెకు అంత శ్రేయస్కరమని మనోరమ తలచేది!

* * * *

సురేంద్రుడు ఆరోగ్యవంతుడై తండ్రివెంట ఇంటికి వెళ్ళాడు. ఇప్పుడు మారుతల్లి అతనిమీద వెనకటి మాదిరిగా శ్రద్ధ తీసుకోవటం లేదు. అందుచేత సురేంద్రుని శరీరంకూడా కొంచెం స్వస్థత చెందింది. కాని పూర్తిగా నయం కాలేదు; ఇంకా గుండెల్లో నొప్పి ఉన్నది. రూపయౌవన పిపాసలింకా అతని మనసులో అంకురించలేదు. వాటినిగురించి అతను ఆలోచించేవాడే కాదు. పూర్వం మాదిరి ఇప్పుడుకూడా అన్యమనస్కుడు; పరావలంబనుడు. కాని తాను ఆధారపడవలసిన వ్యక్తిని ఇంకా అతను వెతుక్కోలేదు; వెతికినంతలో దొరకనూలేదు. దొరక లేదని అతను తన పనులు తాను చూచుకుంటున్నాడా అంటే అదీలేదు. ఇప్పుడు కూడా ఇతర్వంకనే చూస్తూ ఉంటాడు. కాని వెనకటికీ ఇప్పటికీ తేడా ఏమంటే, ఇప్పుడు ప్రతిపనిలోనూ అతను లోపాలు కనిపెడుతూ ఉన్నాడు; గొణుక్కొంటూ ఉన్నాడు. ఇది చూసి— "సురో ఇప్పుడు చాలా మారిపోయా"డని మారుతల్లి అంటూ ఉండేది.

ఈమధ్య ఒకనాడతనికి జ్వరం వచ్చింది. చాలా బాధ పడ్డాడు. కళ్ళవెంట నీరుకూడా కార్చాడు. మారుతల్లి పక్కనే కూర్చుని ఉన్నది. ఇంతకాలానికి ఆమె సురేం

ద్రునిలో మార్పు చూసింది. ఆమె ళ్ళల్లోకూడా నీరు తిరిగింది. చాలా ఆదరంతో సురేంద్రునికళ్ళు తుడిచి—"సురో, ఎందుకు నాయనా?" అన్నది.

సురేంద్రుడు మాట్లాడలేదు. ఒక పోస్టుకార్డు తీసుకుని వంకరటింకర అక్షరాలతో "బడదీది, నాకు జ్వరంవచ్చింది; చాలా బాధగా ఉంది," అని రాశాడు. కాని కార్డు తపాలాపెట్టెలో పడలేదు. ముందు పక్క-ఖాదనుంచి కేబిలుమీదకు పోయింది. తర్వాత ఇల్లు ఊడ్చేవాడు ఆల్బకరావిత్తులూ బిస్కట్లు పొట్లాలూ, బాక్ష తొక్కలతోపాటు ఈ ఉత్తరాన్నికూడా కలిపి తుక్కు-పోగులో పారవేశాడు. సురేంద్రుని ప్రాణప్రదమైన కోరిక, ఎండకు ఎండి, మంచుకు తడిసి, దుమ్ముకొట్టుకుని, గాలికి ఎగిరి ఒక రావిచెట్టు క్రింద చేరి పడింది.

రోజాళ్ళు సురేంద్రుడు జవాబు వస్తుందనే ఆశతో ఎదురు చూశాడు. కాని ఎన్నాళ్ళు గడిచినా జవాబు రాలేదు. నెమ్మదిగా అతని జ్వరం తగ్గింది, లేచి తిరుగుతున్నాడు. తర్వాత కొంతకాలానికి అతని జీవితంలో ఒక కొత్త ఘటన ఘటిల్లింది. ఘటన నూతనమైనా స్వాభావికమైనదే. సురేంద్రుని తండ్రికి ఇది మొదటినుంచీ తెలుసునూ—ఇలా జరుగుతుంది అని అనుకుంటే ఉన్నాడు.

సురేంద్రుని మాతామహుడు పాబనాజిల్లాలో ఒక మధ్యరకం జమీందారు. ఇరవై, ఇరవైయిదు గ్రామాలున్నవి. సంవత్సరానికి యాభైవేల రూపాయలదాకా ఆదాయం వస్తుంది. అతనికి కొడుకులులేరు; ఖర్చుకూడా

లెక్కువ; పైగా ఆడిసు పిసినిడిసి ప్రసిద్ధి. అందుచేతనే తన నీర్ఘాయుష్షిత్రంలో చాలా డబ్బు సంపాదించి పోయాడు. అతని ఆస్తికి దొహ్రాలుడిగా సురేంద్రుడే వారసుడవుతాడని సురేంద్రుని తండ్రికి తెలుసును. బంధువులకూడా అంతే. మామగారు మృత్యుశయ్యమీది ఉన్నారని కబురు వచ్చింది. తక్షణం సురేంద్రుడిలండి రాజుకును వెంట బెట్టుకొని పాటనా బయలుదేరాడు. కాని అక్కడికి చేరక ముందే మామగారు ఈలోకం వదలిపెట్టారు.

శ్రాద్ధం మహా గొప్పగా చేశాడు. ఆస్తులు చూడబోయిన జమీందారే కతినుడు; పైన ఈ పకీలుగారి బందోబస్తుకు ప్రజలు హడలెత్తిపోయారు! ఇక సురేంద్రుడికి వివాహం చేయటం అవసరం. సంబంధాలు కుదిర్చేవారి రాకపోకలతో ఊరంతా అలజడిగా ఉంది. యోగ్యకోసులమధ్య ఎక్కడ కాస్త మంచిపిల్ల ఉన్నదన్నా ఈదండు వారింటి మీదికిపోయి పడేది— రకరకాలు ఆశలూ చూపెట్టేది. ఈవిధంగా నాలుగైదు మాసాలు గడిచాయి. చివరకు మారుతల్లి వచ్చింది. చుట్టపక్కాలందరూ వచ్చారు— బంధుమిత్రులతో ఇల్లు కిటకిటలాడుతున్నది.

తర్వాత రకనాటి ఉదయం, సన్నాయిూ, నౌబత్‌ఖానా, రండోళ్ళూ, బాకాలతో మామగారి గ్రామమంతా దద్దరిల్లచేసి, సురేంద్రుడు పిల్లనిహం చేసుకొని స్వగ్రామం తిరిగి వచ్చాడు.

8

దాదాపు అయిదారు సంవత్సరాలు గడిచాయి. సురేంద్రునితండ్రి ఈలోకంలో లేడు. ప్రజబాబుకూడా చనిపోయినాడు. సురేంద్రునిమారుతల్లి భర్త యిచ్చిన సంపత్తి తీసుకుని కన్నవారింట ఉంటూఉన్నది.

సురేంద్రునికి ఇప్పుడు సుఖ్యాతి ఎంతో అపఖ్యాతి అంత. ఇటువంటి మిత్రవత్సలుడూ, అమాయకుడూ, స్నేహితులను పోషించే జమీందారూ ఇంకొకడు లేడని ఒక ముఠావారు చెప్పుతున్నారు. రెండోముఠావారు ఇటువంటి అత్యాచారీ, ప్రజలను పీడించే జమీందారూ, ఈ ప్రాంతాల్లో ఎప్పుడూ పుట్టలేదని అంటున్నారు. నాకు తెలిసినంతవరకు ఇవి రెండూ సత్యం. మొదటిది సురేంద్రునివక్షంలోనూ, రెండోది అతనిమేనేజరు మధురబాబు పట్లా.

సురేంద్రుని బైఠక్‌ఖానాలో చాలామంది మిత్రులు కూడా ఉంటారు. మహాసంతోషంతో ఇహలోకవాంఛితాలన్నీ తీర్చుకుంటూ ఉంటారు. తాంబూలమూ, తంబాకూ, మద్యమాంసాలకోసం వాళ్ళు వెతకవలసిన అవుసరం అలా ఉంచండి—అడగవలసినపని కూడా లేదు. వాటి అంతట అవే వచ్చేవి.

మేనేజరు మధురబాబుకు ఇవంటే చాలా ఇష్టం. ఖర్చు పెట్టడంలో మహాభారీ చెయ్యి. కాని వీటికోసం జమీం

దారును నష్టపెట్టేవాడు కాదు. శాసించడం ఎట్లాగో వీరికి తెలుసు కాబట్టి ప్రజలే ఈ ఖర్చులు భరిస్తూ ఉండేవారు. మధుర బాబు ఒక్కపైసాకూడా పన్ను బకాయి ఉండనిచ్చే వాడు కాదు. అవసరమైతే ఇల్లు తగలవేయించో, పొలము అమ్మించో, కచ్చేరీగడిలో పెట్టి తాళం వేసో వసూలు చేసే వాడు. ఇలాంటిపను లంటే అతనికి ముహా సుదా!

ప్రజల హాహాకారాలు అప్పుడప్పుడూ శాంతిదేవిచెవుల బడుతూ ఉండేవి. ఆమె భర్తను—"మీరు స్వయంగా జమీందారీవ్యవహారాలు చూడకపోతే ప్రజలు నాశనమై పోతా"రని హెచ్చరిస్తూ ఉండేది.

సురేంద్రుడు నిద్రనుంచి మేలుకొన్నవానివలె—"అదే, అదే! ఇదంతా నిజమేనా?" అనేవాడు.

"నిజంకాదు! దేశమంతా మిమ్మల్ని తిడుతున్నారు. మీచెవులదాకామాత్రం రావటంలేదు. ఇరవైనాలుగు ఘంటలూ స్నేహితులతో కూర్చుంటే ఇవన్నీ మీకెలా వినపడతయి? ఇలాంటి మేనేజరు మనకవసరంలేదు—వెళ్ళ గొట్టండి!"

సురేంద్రుడు ఆప్రతిభుడై—"అదే—రేపటినుంచీ వ్యవ హారాలన్నీ నేనే చూస్తాను," అనేవాడు విచారపడుతూ.

తర్వాత కొన్నాళ్ళపాటు జమీందారీ వ్యవహారాలన్నీ శ్రద్ధగా చూసేవాడు. మధుర బాబు చాలా వ్యాకులపడే వాడు. మరీ సహించలేనపుడు—"సురేన్ బాబూ! ఇలా చేసి జమీందారీ నిలుపుకోగలరా?" అనేవాడు గంభీరంగా.

సురేంద్రుడు మందహాసం చేసి— "బీదల రక్తం పీల్చే జమీందారీ డబ్బు కన్న, లేక పోతే ఏం, మధుర బాబూ?" అనేశాడు.

"అంటే నాకు సెలవివ్వండి. నేను వెళ్ళిపోతాను!"

సురేంద్రుడు నివ్వెరబడిపోయేడు. తర్వాత మళ్ళీ మామూలే. బైరక్‌భానా అంటే బయటికి వచ్చేవాడు కాడు. ప్రస్తుతం ఇంటో ఉపయోగ పచ్చి కలిసింది. ఉద్యానవాటికలో కొత్తగా భవనం ఒకటి కట్టించాడు. ఏలోకేశి అనే వేశ్య కలకత్తానుంచి వచ్చి దాంట్లో దిగింది. ఆట పాటల్లో నుండి ప్రపంచం మరపుకూడా రావలేదు. దులిపిన తేనెతుట్టెలనుంచి తేనెటీగలన్నీ ఒక్కమాటుగా ఎగిరిపోయి ఎక్కడైనా నాలిగట్టు సురేంద్రుని మిత్రులందరూ, బైరక్‌భానా పడలి వెట్టే వాటికాభవనంలో పోయి వాలారు. వాళ్ళని ఆపడానికి హద్దు లేదు. ఓతాన్ హోనికి పరిమితి లేదు. సురేంద్రుడికూడా అక్కడకు లాక్కుపోయారు. నేటికి మూడురోజు లైంది—శాంతికి భర్త కనపడి. నాలుగోనాటి పగలు భర్తనుచూసి, తలుపుకు వీపు ఆనించి కూర్చుని— "ఇన్నాళ్ళనుంచీ ఎక్కడున్నారు?" అని శాంతి భర్తను అడిగింది.

"వాటికా గృహంలో."

"అక్కడ ఎవరున్నారు—ఈమూడురోజులనుంచీ ఇటు తొంగే చూడక పోవటానికి?"

"అదే—"

"అన్నిటికి అదే! నేనంతా విన్నాను," అంటూ శాంతి

పడ్డించింది. "నేను ఏమి తప్పు చేశానని, నన్ను మీరిలా కాళ్ళతో నెట్టివేస్తున్నారు?"

"ఎక్కడ? అలా నేను——"

"కాళ్ళతో నెట్టివేయడమంటే ఇంకా ఏమిటి? ఇంత కన్నా క్రూరమానసం మీకు వేరే ఏముంటుంది?"

"అదే——అదే. వాళ్ళందరూ——"

శాంతి ఇక అసూయల పిసలే పోయింది. ఏడుస్తూ—— "మీరు నాథగలు. నాకు ఇంకెవరూ——పరమాత్మకూడా. నేనింకా మిమ్మల్ని తెలుసుకోలేక పసిపాపనన్నారా? నాకు తెలుసును——నేను మీకు పేరుకాదని! ఒక్క నాడైనా మీమనస్సును వశంచేసుకోలేక పోయాను. నాకష్టాలు మీకెప్పుడూ చెప్పలేదు——స్వతంత్రురాలినని, దుఃఖపడలేదేమో నని!" అన్నది.

"శాంతీ! ఎందుకు ఏడుస్తావు?"

"ఎందుకా? ఏడ్వకా? ఆ అంతర్యామికి తెలుసు. మీరు నన్ను ఆదరించలేదు. మీకుకూడా దుఃఖం ఉంది. నాకర్థంలేకి మీరు మాత్రం ఏమి చేస్తారు?" తర్వాత కళ్లు తుడుచుకొని అన్నది—— "నేను పుట్టినప్పటినుండీ కష్టాలు అనుభవిస్తున్నాను; అనుభవించినా నష్టమేమీ లేదు. కాని మీకష్టమేదో తెలుసుకోగలిగితే——"

సురేంద్రుడు ఆమెను దగ్గరకు లాక్కుని చేతులతో కళ్ళుతుడుస్తూ ——"తెలుసుకుని ఏమి చేస్తావు శాంతీ?" అన్నాడు ప్రేమతో.

ఈ ప్రశ్నకు ఇంకా జవాబున్నదా? శాంతి వెక్కి వెక్కి

వడ్చింది. చాలాసేపు ఉన్నాక శాంతి "మీ ఆరోగ్యం యిప్పుడు బాగోలేదు," అన్నది.

"ఇప్పుడేం? అయిదు సంవత్సరాలనుంచీ లేదు. కలకత్తాలో ఉండగా బండి కింద పడ్డాను. గుండెకు పెద్ద దెబ్బ తగిలింది. ఒకమాసం రోజులు మంచంమీద ఉన్నాను. అప్పటి నుంచీ ఇప్పటి వరకూ నొప్పి కనబడుతూనే ఉంది. ఇన్నాళ్లు ఎట్లా బ్రతికానా అని అప్పు డప్పుడూ నేనే ఆశ్చర్య పడుతూ ఉంటాను."

శాంతి ఆదుర్దాతో భర్త రొమ్ముమీద చేయిపెట్టి— "పదండి, ఈ దేశం వదలి కలకత్తా పోదాం. అక్కడ పెద్దపెద్ద డాక్టర్లు—" అన్నది.

సురేంద్రుడు ఒక్కమాటుగా అనందితుడై—"అలాగే పద. అక్కడ బడదీదీ కూడా ఉంది," అన్నాడు

"మీబడదీదీని చూడాలని నాక్కూడా కోరిగ్గా ఉంది. అమెను పిలిపిస్తారా?"

"పిలిపిస్తాను!" అని తర్వాత కాసేపు ఆలోచించి— "తప్పకుండా వస్తుంది. నేను చనిపోతున్నానని వింటే—" అన్నాడు.

శాంతి భర్తనోరు కప్పిపెడుతూ—"మీకాళ్ళమీద పడతాను. ఇక అలా అనకండి!" అన్నది.

"ఆహా! ఆమె వస్తే నాకిక వీడుఃఖమూ ఉండదు."

శాంతి ఆత్మాభిమానానికి కొంచెం దెబ్బ తగిలింది. ఇంతకుముందే భర్తకు తా నేమీ కాదని చెప్పిఉన్నది. కాని సురేంద్రుడు అంతదాకా ఆలోచించలేదు; అంత

దూరం పరికించనూ లేదు. తను చెప్పినదానికే మహా సంతోషపడుతున్నాడు—"నువ్వు స్వయంగా పోయి బడదీదీని పిల్చుకురా, ఏమంటావు?" అని అడిగాడు.

కట్ట తెగిన దీప్రవాహం లాగా శాంతికళ్ళనుంచి అశ్రువులు ప్రవహింప నారంభించినవి.

మర్నాడు శాంతి దాసిచేత మధురబాబుకు—"ఉద్యానవాటికలోకి తీసుకొనివచ్చిన మనిషిని వెంటనే వెళ్ళగొట్టకపోతే మేనేజరుపనిలోనుంచి మానుకోవలసివస్తుం" దని కబురు పంపించింది తర్వాత—"ఏమైనా కానియ్యండి, మీరు బయటికి పోయినట్లయితే నేను తలుపులగొట్టుకు చస్తా," నని భర్తను బెదరించింది.

"అదే—కాని వాళ్ళు—"

"'కాని' సంగతి నేను చూస్తాను," అని శాంతి మళ్ళీ దాసిని పిలిచి—"ఆదౌర్భాగ్యుల్ని ఇట్లో అడుగు పెట్టనివ్వద్దని దర్వానుతో చెప్పు," అని చెప్పింది.

వ్యవహారం పెడతిరిగిందని గ్రహించి మధురబాబు ఏలోకేశికి సెలవుచీటీ ఇచ్చాడు. మిత్రులు ఇక లాభం లేదని వెళ్ళిపోయారు. మళ్ళీ నెమ్మదిగా సురేంద్రుడు జమీందారీపనులు గూడా ఆరంభించాడు.

సురేంద్రుని కలకత్తాప్రయాణం ప్రస్తుతం ఆగిపోయింది. గుండెనొప్పికూడా చాలావరకు తగ్గినట్లుగానే కనపడింది. కలకత్తా పోవటానికి శాంతి అంత ఉత్సాహం కనపర్చలేదు. భర్తకు ఇక్కడే, తాను చేయగలిగినంత సేవ చేయనారంభించింది. కలకత్తానుంచి డాక్టర్ని ఒకాయన్ని పిలి

పించి చూపించింది. డాక్టరు సంగతంతా విని, పరీక్ష చేసి, ఔషధం వ్రాసి ఇచ్చాడు. హృదయపు పరిస్థితి బట్టి శారీరకంగానూ, మానసికంగానూ పరిశ్రమ చేయకూడదని హెచ్చరించాడు.

ఇప్పుడు డాక్టరుసలహానుసరించి సురేంద్రుడు జమీందారీవ్యవహారాలు చూడటంలేదు. మేనేజరు మళ్ళా మామూలుగానే అత్యాచారాలు చేయసారంభించాడు. ప్రజలలో హాహాకారాలు బయలుదేరినవి. అవి అప్పుడప్పుడూ శాంతి చెవిదాకా వచ్చేవి! కాని వాళ్ళకు చెప్పే సాహసించేది కాదు.

౮

కలకత్తా భవనంలో ప్రత్యేకాభిమానపు స్థానంలో ఇప్పుడు సినచంద్రుడు యజమాని. మాధవికి బదులు శివచంద్రుని భార్య ఇప్పుడు యజమానురాలు. మాధవి ఇంకా ఇక్కడనే ఉన్నది. శివచంద్రుడు ఈమెను చాలా ఆదరంగానే చూస్తున్నాడు. కాని మాధవికి ఇక్కడ ఉండటానికి మనస్సు కొలకటం లేదు. ఇంటి దాసదాసీలూ, మేనేజరూ, గుమస్తా వగైరాలు ఇప్పుడు కూడా ఈమెను బడదీదీ అనే పిలుస్తున్నారు. కాని, పెళ్ళైతాళ్ళుచెవి మరో వ్యక్తిచేతికి పోయిందని వారందరికీ తెలుసు. అలాగని శివచంద్రుని భార్య మాధవిని అమర్యాద కాని అవజ్ఞ కాని చేస్తూవున్నదనటానికి వీలులేదు. కాని ఆమె చూపించే భావాన్ని బట్టి

ఆమె అనుమతీ పరామర్శా లేకుండా అన్ని పనులూ తాను స్వతంత్రించి చేయకూడదని మాధవి బాగా గ్రహించింది.

అప్పుడు తండ్రిగారి పెత్తనం; ఇప్పుడు అన్నగారి అమలు. అందువల్లనే కొంత మార్పు కూడా వచ్చింది. పూర్వం ఆదరమూ వున్నది, అధికారమూ వున్నది—ఇపుడు ఆదరం వున్నది కాని అధికారం తగ్గింది. అపుడు తండ్రిగారి ఆదరమంతా ఈమె ఒక్కర్తెమీదనే—ఇపుడు ఆత్మీయుల్లో ఈమెకూడా ఒక్కర్తే అయింది.

ఎవరైనా, నేను శివచంద్రునిగానీ అతని భార్యనుగానీ దోషిని చేస్తున్నానని—స్పష్టంగా అనకుండా అటూ యిటూ మెలికలు తిప్పి నిందిస్తున్నానని తలస్తే—వారు నన్ను సరిగా అర్థం చేసుకోలేదన్నమాట. ప్రపంచ రీతి-నీతులు నేటివరకూ ఎలా వున్నప్పటికీ అవి మాత్రం నేను యిక్కడ వ్రాశాను. మాధవిగీత మించిరి కాదు; మంద భాగిని; ఆమెకు నా అనేవారు లేరు. అందుకని యితరులు తమ హక్కులు ఎందుకు వదలుకుంటారు? భర్తవల్ల స్త్రీమోద భార్యకు అధికార మున్నదని ఎవరు ఎంగిలి? శివచంద్రుని భార్య ఇంతమాత్రం తెలుసుకోలేదా? శివచంద్రుడు మాధవికి సోదరుడు. కాని అతని భార్యకు మాధవి ఎవరు? మాధవికి అంతా తెలుసు. ఆమె నదికి చిన్నదిగా ఉన్నప్పుడు వ్రజబాబు ఇంకా బ్రతికే వున్నాడు. అప్పుడు ప్రపంచానికూ ఆమెకూ అట్టే తేడా చూపించేది కాదు మాధవి. ఇప్పుడు అభిప్రాయాలు కలగటం లేదు. మాధవి మొదటినుంచీ అభిమానిని—అందుకనే అందరికీ తగ్గివుండేది. మాటవడే

ఓర్పు లేదు — అందుకనే మాట్లాడేది కాదు. బలం లేని చోట తల యెత్తుకు నిలబడటమంటే ఆమెకు తల కొట్టి వేసినట్టు వుండేది. మనస్సుకు కష్టం కలిగినా మాట్లాడకుండా సహించేది. అన్నకు ఏమీ చెప్పేది కాదు. పితురీలు చెప్పే అభ్యాసం ఆమె కెప్పుడూ లేదు. ఆత్మీయతను అడ్డు చేసుకొని అధికారం సంరక్షించుకోవడమంటే ఆమెమనస్సు ధిక్కారం చేసేది. సానూన్య స్త్రీలవలె కలహించటమంటే ఆమెకు ఎక్కడా లేని ఏవగింపు.

" నేను మాయింటికి వెళ్తాను, అన్నాయి, " అని ఒక రోజున మాధవి అన్నను అడిగింది.

శివచంద్రుడు విస్మయంతో " అదేమిటి, మాధవీ ! అక్కడ యెవరూ లేరుగా ! " అన్నాడు.

మాధవి చనిపోయినభర్త నుద్దేశించి, " వారిమేనల్లుడూ చెల్లెలూ కాశీలో వుంటున్నారు. వారిని తీసుకు వచ్చి గోవిందపురంలోనే వుంటాను, " అన్నది.

గోవిందపురం పాబనా జిల్లాలోని ఒక క్షుద్రగ్రామం. మాధవి ఆ త్తగారియిల్లు అక్కడనే వున్నది. శివచంద్రుడు నవ్వుతూ, " అదెలా! అక్కడ వుంటే నీకు చాలాయిబ్బంది కాదూ ? " అని అడిగాడు.

" ఇబ్బంది యేముంది? ఇల్లింకా పడిపోలేదు. పది పన్నెండు యెకరాల పొలంకూడా వున్నది. వాటితో ఒక విధవకు జరగదా? "

" జరగదనీ కాదు, డబ్బు లేదనీ కాదు. ఎలాగయినా నీవు చాలా ఇబ్బంది పడతావు, మాధవీ! "

"ఇబ్బంది యేమున్నుంటుంది లే, అన్నాయి!"

శివచంద్రుడు కాస్త ఆలోచించి—"ఎందుకు పోతున్నావు, చెల్లీ! నాకు దాచకుండా చెప్పు. నే నంతా సరి చేస్తాను," అన్నాడు.

ఇంతకు ముందు శివచంద్రుడు భార్యదగ్గర చెల్లెలి మీద యేవయినా పితూరీలు విని వుండవచ్చు. బహుశ అవి జ్ఞాపకం వచ్చే పైమాట అని వుంటాడు. కాని మాధవి ముఖం సిగ్గుచే కందగడ్డ లాగయింది—"దాదా, నేను పోట్లాడే నీయింట్లోనుంచి వెళ్ళి పోతున్నానని భావిస్తున్నావా?" అని అడిగింది.

శివచంద్రుడుకూడా సిగ్గుపడ్డాడు—"కాదు, అది కాదు! నేను ఆమాట అనలేదు. ఈయిల్లు పూర్వంనుంచీ నీదే కదా. మరి యివ్వాళ యెందుకు వెళ్ళా లంటున్నావు?" అని తడబడుతూ అన్నాడు.

ఇద్దరికీ ఒక్కసారే తండ్రి జ్ఞాపకం వచ్చాడు. ఇద్దరి కళ్ళలోనూ నీరు కనపడింది—"మళ్ళీ వస్తాను. మీ అబ్బాయికి వడుగు చేసుకొనేటప్పుడు తప్పకుండా తీసుకు వద్దువు కాని—ఇప్పుడు పోనీయి," అని కళ్ళు తుడుచుకొని మాధవి అన్నది.

"అదింకా ఎనిమిది సంవత్సరాల తర్వాత మాటగా?"

"బ్రతికి ఉంటే తప్పకుండా వస్తాను!"

ఏవిధంగానూ మాధవి ఇక్కడ ఉంటానికి ఇష్టపడలేదు. వెళ్ళే ప్రయత్నాలు చేయసాగింది. కుటుంబమంతా వదినకు వప్పచెప్పింది. దాసదాసీలను ఆశీర్వదించింది. వెళ్ళ

బోతూవుండగా శివచంద్రుడు అశ్రుపూరిత నేత్రాలతో చెల్లెలి దగ్గరకు వచ్చి—"మాధవీ! మీ అన్నాయి మెప్పుడూ నిన్నేనీ అనలేదు కదా?" అని అడిగాడు.

"అదేమి మాట, దాదా?" అని మాధవి నవ్వింది.

"నిజమేనా?"

"నిజం."

"అయితే బో. నీ యింటికి నిన్ను పోతుంటే నేను వద్దనను. నీకు యెక్కడ భాగ్యం అక్కడే వుండు. కాని ఎప్పుడూ మేమూ మా స్థితి తెలుపుతూ వుండు."

మాధవి ముగ్గు కూతి వెళ్ళి తమ్ముడ్ని కొడుకును వెంట పెట్టుకొని గోవిందపురం వచ్చి సుమారు ఏడు వత్సరాలు గడిచినాక మళ్ళీ భర్త యింట్లో ప్రవేశించింది.

అపుడు గోవిందపురంలో వుండే చటర్జీ మహాశయునికి గొప్ప విపత్తు సంభవించింది. వీరూ యోగీంద్రుని తండ్రి మంచి స్నేహితులు. అందుకనే యోగీంద్రునితండ్రి మృత్యు సమయంలో తన ఆస్తినంతా వీరికి అప్పచెప్పి పోయాడు. యోగీంద్రుడు ప్రతినిత్యమూ కూడా పొలం అంతా యితనే చూస్తూవుండేవాడు. యోగీంద్రుడు అంత శ్రద్ధ వహించేవాడు కాడు. కారణం సామాన్యంగా దగ్గర బోలెడు డబ్బున్నది. అందుచేతనే పితృవత్తమైన యీ స్వల్ప ఆస్తిని అతడు జాగ్రత్తచేయలేదు. చేయవలసిన అవసరంకూడా కనపడలేదు. తర్వాత వీరు చనిపోయినప్పటినుంచీ చటర్జీ గారు ఏ ఆటంకాలూ లేకుండా ఈ ఆస్తిని అనుభవిస్తూ తన అధికారంలో ఉంచుకొన్నారు. ఇపుడు మాధవి

ఇన్నేళ్ళ తర్వాత తిరిగివచ్చి చటర్జీగారి భుక్తానికి భంగం కలిగించింది. చటర్జీగారికి ఇదంతా అన్యాయంగా తోచింది. మాధవి ద్వేషంతోనే ఇలా చేసిందనికూడా స్పష్టంగా గ్రహించారాయన. చాలా నిస్పృహతో ఆమెయింటికి వచ్చి—"అదే, అమ్మాయి! నీకివ్వన్న రెండువేలరూపాయలుగాను పది సంవత్సరాల శిస్తు బకాయి వుంది. వడ్డీ మొదలుతో ఇప్పుడది ఏభై రూపాయలవుతుంది. వేలం వేయటానికి సిద్ధంగావున్నారు," అని అన్నాడు.

మాధవి అతనిచ్చిన కాగితాన్ని సంతోషంతో కుతూహలంతో "డబ్బుకోసం ఏమీ దిగులుపడనక్కర్లే" దని చెప్పించి, వెంటనే వంద రూపాయల నోటు ఒకటి యిచ్చి పంపించింది. ఈ డబ్బు చటర్జీగారికి వెయ్యి విధంగా ఉపయోగపడింది.

మాధవి యింత తేలిగ్గా వదలలేదెవ్వరూ. సంతోషంతో పంపి—"కేవలం యీ రెండెకరాలే మిగిలినవి మా మామగారికి భుక్తికి గతస్తూ ఫలంకరు కాబట్టి యింకా భూమి ఉండాల్సి ఉంది. ఎంతవరకూ భూమి ఎక్కడ ఎవరి దగ్గర ఉన్నదని?" అని అడిగించింది.

చటర్జీ మహాశయుడు మహోత్సాహంతో స్వయంగా విచ్చేసి "అదంతా ఇమ్ముడు పోయింది. కొద్దిగావుంటే మక్తాకు యిచ్చి వుండి. ఏడెనిమిది సంవత్సరాల నుంచీ జమీందారుకు పన్నులు చెల్లించకపోతే భూమి ఎళ్ళా ఉంటుందిగీ" అని జవాబిచ్చాడు.

"భూమిలో ఏమీ పండటం లేదా, యీకాస్త శిస్తు

చెల్లించక పోవటానికి? నిజంగా అమ్ముకు పోయి వుంటే దాన్ని మళ్ళీ తీసుకోవటానికి ప్రయత్నిస్తాను. కాయితాలూ అవీ యెవరి దగ్గర ఉన్నవి?"

చటర్జీగారు ఏదో జవాబిచ్చారు. మాధవికి అది అర్థం కాలేదు బ్రాహ్మణుడు మెల్లగా ఏదో గొణుక్కున్నాడు. తర్వాత గొడుగు వేసుకొని తిన్నగా జమీందారుగారి కచేరీ వుండే లలితగ్రామం బయలుదేరాడు. ఈ గ్రామం లోనే సురేంద్రుడు ఉండేది. మధుర బాబుకచ్చేరీ కూడా ఇక్కడే. ఏ జెనిమిది కోసుల దూరం నడచి తిన్నగా మధుర బాబు దగ్గరకు పోయి—"రక్షించు, బాబూ! బీద బ్రాహ్మణ్ణి. ఇళ్ళు వెంట తిరిగి బిచ్చ మెత్తుకు తినాలి," అని పెద్దపెట్టున యేడ్చాడు.

మధుర బాబుదగ్గరకు రోజూ యిలా చాలామంది వస్తూ వుంటారు. "ఏమి వచ్చింది?" అని అడిగాడు.

"రక్షించాలి, బాబూ—"

"నీ కేమొచ్చింది?"

విధుచటర్జీ అప్పుడు మాధవి యిచ్చిన వందరూపాయలు వారిచేతిలో దక్షిణగా పెట్టి—"న్యాయమూర్తులు, తమరు రక్షించకపోతే నా సర్వమూ పోతుంది."

"సరే, వివరంగా చెప్పు."

"నాది గోవిందపురం. పేరు విధుచటర్జీ. రామతను స్నాలు విధవ కోడలు ఇన్నాళ్ల తర్వాత ఎక్కడనుంచో వచ్చి నాఆస్తి సంతా దఖలు చేసుకోవాలని చూస్తున్నది."

మధుర బాబు నవ్వుతూ—"ఆమె నీఆస్తినంతా దఖలు

పరచుకోవాల సంటున్నదా లేక నీవే ఆమె ఆస్తినంతా స్వాధీన పరచుకోవా లంటున్నావా?" అని అడిగాడు.

బ్రాహ్మణు డపుడు బందెం ముట్టి మధుర బాబు రెండు చేతులూ పట్టుకొని "నేను పది సంవత్సరాలనుంచీ సర్కారువారి శిస్తు చెల్లిస్తూ వస్తున్నాను, బాబూ!" అన్నాడు.

"ఫలసాయం అనుభవిస్తున్నప్పుడు శిస్తు చెల్లించవా?"

"బాబూ, తమరు రక్షించాలి—"

మధుర బాబు కీలు కనిపెట్టాడు—"విధవను మోసపుచ్చాలని చూస్తున్నావా?"

బ్రాహ్మణుడు గుడ్లు వప్పజెప్పి ఊరుకున్నాడు.

"ఎన్నెకరాల భూమి?"

"పాతిక ఎకరా లుంటుంది."

మధుర బాబు ఖరీదు అంచనావేసి—"కనీసం మూడు వేల రూపాయలు చేస్తుంది. కచేరికి సజరానా ఎంత చెల్లిస్తావు?" అని అడిగాడు.

"తమరు సెలవిచ్చినంత! — మూడువందల రూపాయలు."

"మూడు వందలిచ్చి మూడువేల రూపాయల ఆస్తి కాజేస్తావా? నావల్ల ఏమీ కాదు."

బ్రాహ్మణుడు పొడికంట తడిపెట్టుకొని, "మరి యెంత సెలవిస్తారు?" అన్నాడు.

"ఒక వెయ్యి ఇస్తావా?"

తర్వాత యిద్దరూ రహస్యంగా చాలాసేపు మాట్లాడుకున్నారు. ఫలితంగా పది సంవత్సరాల శిస్తు బకాయీ—

దానికి వడ్డీ కలిసి పదిహేను వందల రూపాయలకు, మాధవి మీద దావా పడింది. సమను జారీ అయింది కాని మాధవి దాకా రాలేదు. ఎక్స్‌పార్టీ డిక్రీ అయింది. మాస మున్నర గడిచినాక శిస్తు బకాయికి గాను జమీందారు దావా వేసి ఇల్లూ పొలమూ జప్తుచేశాడని మాధవి తెలుసు కున్నది.

"మీ దేశం మొగలాయి రాజ్యమా ఏం, తల్లీ?"— మాధవి పొరుగావిడను అడిగింది.

"ఎందుకని?"

"ఎందుక నేమిటి? నా ఆస్తినంతా ఒకమనిషి పట్ట పగలు దోచి వేయడం మీరు చూడటం లేదా?"

"మావల్ల ఏమవుతుంది? జమీందారుగారే వేలం వేస్తే మాబోటి బీదా బిక్కా ఏమి చేయగలం?"

"నాకు తెలియకుండా నా ఇల్లు వేలం వేయటమా! ఇంత ఘోరం ఎక్కడన్నా వుందా? జమీందారు ఎలాంటి వాడేమిటి?"

పొరుగావిడ జమీందారు గారి సంగతి అంతా వివరంగా చెప్పి, "ఇంత అత్యాచారీ, ఇంతగా ప్రజలను పీడించే జమీందారును ఈ ప్రాంతాల్లో నేనెప్పుడూ చూడలే"దని తేల్చింది.

"జమీందారు గారిని స్వయంగా చూస్తే లాభం ఉండదా?"— మాధవి భయంతో అడిగింది. సంతోష కుమారునికోసం ఈపనికికూడా ఆమె వొప్పుకున్నది.

పొరుగావిడ అప్పు డేమీ చెప్పలేదు. కాని రేపు తన

మేనల్లుణ్ణి కనుక్కొనివచ్చి చెప్పుతానని వాగ్దానం చేసింది. ఆమె మేనల్లు డిదివరకు రెండుసార్లు లలిత్‌గ్రామం వెళ్ళాడు. జమీందారుగారిసంగతీ మేనేజరుసంగతీ అతనికి బాగా తెలుసును. వీరిదే కాదు, వాటికాగృహంలో ఉండే ఏలో కేశి సంగతికూడా అతడు వినివచ్చాడు. 'మాధవి జమీందారును చూడటం ఉచితమా కాదా' అని మేనత్త అతనిని అడిగినప్పుడు, ముఖాన్ని సాధ్యమైనంతవరకు గంభీరంగా పెట్టి, "ఆమెవయస్సెంత?" అని ప్రశ్నించాడు.

"ఇరవై, ఇరవైయొకటి ఉంటుంది."

"చూపులకు ఎలా ఉంటుంది?"

"దేవకన్యక!"

అప్పుడతడు ముఖభంగిమ మార్చి—"చూస్తే పని కావచ్చు. కాని ఆమె ఈరాత్రే పడవ కుదుర్చుకుని తండ్రిగారింటికి వెళ్ళటం మంచిదని నా ఉద్దేశం," అన్నాడు.

"ఎందుకని?"

"నీళ్ళు చెప్పావుగా, ఆమె దేవకన్యకని."

"అయితే ఏం?"

"అదే అసలు మూలం, చూపులకు అందంగా ఉన్నారంటే జమీందారు సురేన్ రాయి చేతిలోనుంచి తప్పించుకో లేరు."

మేనత్త పెదవివిరుపు వేలు పెట్టుకొని—"ఏమిటి! అంతేనా?" అన్నది.

"ఆ! అంతే. ఈసంగతి దేశమంతటికీ తెలుసు!" అన్నాడు మేనల్లుడు మందహాసం చేస్తూ.

"అయితే చూడటం మంచిది కాదా?"

"ఎంతమాత్రమూ మంచిది కాదు."

"మరి ఆస్తిపాస్తులన్నీ పోతున్నాయిగా?"

"చటర్జీగారు ఈ వ్యవహారంలో ఉన్నపుడు ఇంకా ఆస్తిమీది ఆశగా ఉన్నదా! కులీనుల పిల్ల. ఆఖరికి ధర్మం కూడా పోగొట్టుకుంటుందా?"

మర్నాడు ఆమె మాధవికి ఉపోద్ఘాతంలా చెప్పింది విని మాధవి స్తంభించి పోయింది. అపేశంలా జమీందారు సురేన్‌రాయ్‌తో కలిసి ఉన్నారు. 'సురేన్‌రాయ్' పేరు ఆమెకు చాలా పరిచయమైంది. కాని తాను ఎరిగిన వ్యక్తిస్వభావంతో ఇతని స్వభావాన్ని మేళవించుకోలేదు. అయిదు సంవత్సరాలక్రితం ఒకపూట ఆమె ఎన్నో సార్లు తలచింది. కాని ఇపుడు మరచిపోయినది మళ్ళా జ్ఞాపకం వచ్చింది

స్వప్నాలతోనూ, యోచనలతోను ఆమెకు రాత్రంతా నిద్ర పట్టలేదు. పూర్వపుసంగతులు అనేకం జ్ఞాపకం వచ్చినవి. చాలాసార్లు ఆమెకళ్ళవెంట నీరు కారింది. మర్నాడు సంతోషకుమారుడు, "అత్తయ్యా, నేను అమ్మమ్మగారికి పోతా," అని భయపడుతూ అడిగాడు.

మాధవికూడా అక్కడికే వెళ్ళాలని ఒకవిధంగా నిశ్చయించుకున్నది. ఇక్కడినుంచి కదిలితే ఆమెకు కాశీవెళ్ళటం తప్ప గత్యంతరం లేదు. సంతోషునికోసం జమీందారునుకూడా చూడ దలచుకొన్నది. కాని ఇరుగుపొరుగువారు గట్టిగా వద్దన్నారు. ఇప్పుడు ఎక్కడికి పోవాలన్నా

ఇంకో కూతురి ఉత్సాహం పిచ్చి పూర్చుంది, రూప యూవ నాళ్ళు!—" పాపం తాత! ఈ ఉత్సాహాలంతా నన్ను అంటి పెట్టుకొని ఉన్నవి కూడా " అని మాధవి లోలోపల అనుకొన్నది. ఆప్యాయత మమతానురాగాలు అంతే, అవి వీటిని మించిపోయి. ఇంకేవీ చేసేని రుసూహా ఎప్పుడూ లేదు. భర్త చనిపోయినాక తండ్రిగారింటికి వెళ్ళినప్పుడు అందరూ ఆమెను " బడబాగ్ని " అని పిలిచారు; అందరూ " తల్లీ! " అన్నారు. ఈ రెండు తీవ్రాతిశీవ్ర పదాలు ఆమె జీవితాన్ని క్షణంలో భస్మరాశిని చేశాయి. బడబాగ్ని అంటే మండే నిప్పు వంటిది అని అర్థం. తల్లి అంటే ఎవరికైనా ఎంతో ఆప్యాయత, ఆదరణ, ప్రేమలు పంచి పెట్టేది అని అర్థం. ఈ రెండు రూపయౌవనాలు తలపుకు వచ్చినవి! ఉప్పుమ మనస్సులో లేవు— స్మృతి పథంలో వచ్చాయి అంతవరకే వాటిని గురించి ఆలోచిస్తున్నది. విశేషించి రూపవతి సంగతి! ఆమెకు ఎక్కడా లేని నీవ గిభూతిగా అనిపించింది. "ఇక్కడి ప్రజలు అంధులా లేక పశువులాలా" అని ఆమె అనుకొన్నది. కాని మాధవి చూపులు కొద్దిసేపు పడినవి. అందరి మనస్సూ ఆమెవూదిరి ఇర్రవై, ఇరవై లేనట్టి ఏళ్ళకే వృద్ధాప్యంలోకి వాగని ఆమెకు తెలియును.

తర్వాత మూడురోజులకు జమీందారుగారి నౌకరు వచ్చి ఆమె వాకిట్లో తిష్ఠవేసి సుమారు ఒకటిన్నర గంటసేపు కూర్చుని సంపాదించిన ఈకొద్ది గ్రామస్థుల కందరికీ తెలియజేయ సారంభించాడు! మాధవి ఇల్లు వదలిపెట్టి, సంతోషుని చేయి పట్టుకొని, దాసీని అనుసరించి పోయి పడవ ఎక్కింది.

ఇంటిదగ్గరగానే నది. సోమరాపురం పోనిప్పమని నావికునితో చెప్పింది—ఒకమాటు ప్రమాలను చూస్తుంది. గోవిందపురానికి సోమరాపురం పదిహేను క్రోసుల దూరం ఉంటుంది. ప్రమాలను అక్కడే యిచ్చాను. ఒక సంవత్సరమైంది, ఆమె కాపురానికి పోయి. మళ్లీ చూట్టం పడుతుందో పడదోనని మాధవి ఇప్పుడే చూచి పోదలచుకున్నది. ఆమె కలకత్తాలో ఉంటే ప్రమాల ఎప్పుడైనా కనపడుతుంది, కాని మాధవి ఇక కలకత్తా పోదలచలేదు.

సూర్యోదయంతోపాటు నావికులు నావను కూడా వదిలారు. నావ ప్రవాహానికి ఎదురుగా పోతూఉన్నది. గాలి కూడా అనుకూలంగా లేదు. అందుకనే, నావ వెదురు తోపుల మధ్యగుండా చువ్వాలను తప్పించుకుంటూ నెమ్మదిగా పోతూఉన్నది. సంతోషకుమారుని ఆనందానికి మేర లేదు. వాడు నావమీద పడుతూఉన్న వెదురు బెత్తాలను విరవటంలో నిమగ్నుడై ఉన్నాడు. "గాలి యిలాపుంటే రేపు మధ్యాన్నానికిగాని నావ సోమరాపురంచేర" దని నావికులు చెప్పారు.

ఇవ్వాళ ఏకాదశి. మాధవికి ఉపవాస దినం. కాని సంతోషునికోసం పడవ ఎక్కడన్నా ఆపి వంట చేయవలసి ఉంది. "పాడాగంజ్‌లో నావను కట్టివేస్తే వీలుగాఉంటుంది. అక్కడ సమస్తమూ దొరుకుతవి," అని నావికుడు చెప్పాడు.

"అలాగే చేయి, బాబు! పది ఘంటల లోపల కురవాడెలానన్నా ఎంగిలి పడేటట్లు చూడు," అన్నది దాసి.

౯

కార్తీకమాసం వెళ్ళిపోవచ్చింది. కొంచెం చలికూడా ప్రారంభమయింది. సురేంద్రుడు పైఅంతస్తు గదిలో కిటికీ దగ్గరగా టేబిలు ముందు కూర్చుని ఉన్నాడు. కిటికిలోంచి బాలసూర్యుని లేత కిరణాలు టేబిలు మీద పడుతూ ఉన్నాయి. ఆదృశ్యం చాలా మనోహరంగా ఉన్నది. సురేంద్రుడు ఆర్డీలూ, భాగవతపుస్తకాలూ, జడ్జిమెంట్లూ ఒక్కొక్కటిగా తిరగవేస్తూ ఉన్నాడు. ఇవన్నీ చూడటం అతనికి అలవాటైపోయింది. ఈపని లేకపోతే అతనికి కాలం కూడా గడవనంటలేదు. శాంతితో ఈవిషయమై చాలా పోట్లాటకూడా జరిగింది. చాలా వాదించినమీదట—అక్షరాల వంక చూచినంత మాత్రాన గుండెనొప్పి యెక్కువ కాదనీ, అభ్యాసబలంతోనన్న అక్కడ నుంచి కదలించినా విశేష ప్రయోజనమేమీ ఉండదనీ, ఆమెకు నచ్చచెప్పాడు. అందుచేత శాంతి బవ్వుకొని అవసరమైన సహాయంకూడా చేస్తూ ఉన్నది.

ఇపుడామెకు భర్తమీద పూర్తి అధికారం కలిగింది. ఆమె ప్రతిమాటా చలామణి అవుతూ ఉన్నది. నిజానికి, ఆమెమాట ఎప్పుడుకూడా తోసివేయబడలేదు. ఈదొర్భాగ్యులైన మిత్రుల మూలానే శాంతి కొన్నాళ్ళు దుఃఖం అనుభవించింది. ఇపుడామె చెప్పినప్రకారం సురేంద్రుడు క్రిందకు దిగటంకూడా మానివేశాడు. శాంతి ప్రాణపదంగా

డాక్టరుగారి సలహా పాలిస్తూ వస్తున్నది.

ఇప్పుడే ఆమెరంగు దారంతో కొన్ని కాయితాలు కట్ట కట్టి కిందకు దిగి పోయింది. సురేంద్రుడు ఒక కాగితం మీది నుంచి దృష్టిమరల్చి "శాంతీ!" అని హఠాత్తుగా పిలిచాడు.

శాంతి ఏదో పనిమీద పోయింది. కాసేపట్లో తిరిగివచ్చి "పిల్చారా?" అని అడిగింది.

"ఆఁ ఒకమాటు కచేరికి వెళ్లి వస్తాను."

"వద్దు. ఏంకావాలో చెప్పండి, నేనే తెప్పించి యిస్తాను."

"ఏమీలేదు. ఒకమాటు మధురబాబును చూడాలి."

"వారిని పిలిపిస్తాను. మీరు వెళ్లవద్దు! అయితే వారితో యివ్వడంత అవసర మేమొచ్చింది?"

"కార్తీకమాసం గడిచినాక పనిలోకి రావద్దని చెప్పి వస్తాను."

శాంతికి విస్మయం కలిగింది. కాని సంతుష్టురాలై—"అతని అపరాధం?" అని అడిగింది.

"అపరాధ మేమిటో నేను సరిగా చెప్పలేను—కాని చాలా పెచ్చుమీరి పనులు చేస్తున్నాడు." తర్వాత కోర్టు సర్టిఫికెట్లూ ఇంకా కొన్ని యితర కాయితాలూ చూపిస్తూ అన్నాడు—"గోవిందపురంలో ఒక విధవ ఆస్తిపాస్తులన్నీ చాటుగా వేలం వేయించికొనేశాడు. నాకు మాటమాత్ర మయినా చెప్పలేదు."

"పాపం విధవదా! చేసింది మంచి పనికాదు—కాని వేలం వేసింది ఎందుకు?"—శాంతి విచారంతో అడిగింది.

"పది సంవత్సరాల నుంచీ శిస్తు బకాయి ఉంది వడ్డీ అసలూ కలిపి దానికే పది హేను వందలకు దావాచేశాడు."

డబ్బు సంగతి వినగానే శాంతికి మధురబాబు మీద సానుభూతి కలిగింది. "ఇందులో మేనేజరు తప్పేమున్నది? అంత డబ్బు యెలా వదలి పెడతాడు?"—శాంతి మంద హాసం చేస్తూ అడిగింది.

సురేంద్రు డన్యమనస్కంగా ఆలోచిస్తు కూర్చున్నాడు.

"అంతడబ్బు వదలిపెడతారా?" శాంతి మళ్ళీ అడిగింది.

"వదలక ఒక నిరాధారు డాత్మైన విధవను యింట్లో నుంచి వెళ్లగొడతావా?—నీసలహా ఏమిటి?"

ఆమాటలలోవున్న జ్వాల శాంతికి అంటుకొన్నది. అప్రతిభురాలై, "నేను ఇంట్లో నుంచి వెళ్లగొట్టమని చెప్పటం లేదు. అసలు మీడబ్బు మీరు ధర్మం చేస్తుంటే నేనెందుకు అడ్డుపడతాను?" అని భీరవంగా అన్నది.

సురేంద్రుడు నవ్వుతూ అన్నాడు: "అదికాదు, శాంతీ! నాడబ్బు నీదికాదా? నీవే చెప్పు, నేను తీసుకొన్నది నీవు—"

"అబ్బ! అవేమి మాటలండీ?—"

"నీవు నాకిష్టమైన పనులు చేయవా?"

శాంతి కళ్ళలో నీరు తిరిగింది. భర్త ఆరోగ్యం కూడా సరిగా లేదు—"అలాంటి మాటలెందుకు చెప్తారండీ?" అన్నది.

"నాకు చాలా బాగుంటుంది. అందుకనే చెప్పాను. నీవు నా కోరిక తెలుసుకొని ఉండవా, శాంతీ?"

శాంతి ముఖం చెరుగుతో కప్పుకొని తల డూపింది.

కాసేపు ఊరుకుని— " నా బడదీదీ పేరు! " అన్నాడు సురేంద్రుడు. శాంతి ముఖంమీద నుంచి చెరగు తీసి సురేంద్రునివంక చూసింది.

" ఇదిగో చూడు, నా బడదీదీ పేరు. " అన్నాడు సురేంద్రుడు ఒక కాగితం చూపిస్తూ.

" ఎక్కడ ? "

" ఇదిగో 'మాధవీదేవి' — ఈమెఇల్లే వేలంవేశారు. "

ఒక్క క్షణంలో శాంతి అనేక విషయాలు గ్రహించింది—"అందు చేతనేనా ఆ స్తంతా తిరిగి ఇ ్వాలంటున్నారు?" అని అడిగింది.

" అందుచేతనే తిరిగి ఇస్తాను, సర్వమూ—సమస్తమూ!" అని సురేంద్రుడు మందహాసం చేస్తూ జవాబిచ్చాడు.

మాధవి పేరు విని శాంతి దుఃఖము రాలైంది. లోపల కొంత హింసా భావం కూడా కలిగింది. "ఆమె మీ బడదీదీ కాదుగా! "మాధవీదేవి" అని మాత్రం ఉన్నది. పేరుకే—"

" బడదీదీ పేరును ఆ మాత్రమైనా గౌరవించనా? "

" గౌరవించండి, కాని ఆమెకోసంగతి ఏమి తెలుస్తుంది? "

" తెలుసుకో లేదని నేను అగౌరవం చేయగలనా? "

" ఈ పేరు చాలామందికి ఉన్నది. "

" నీవు దుర్గా నామం రాసి దానిమీద కాలు పెట్టగలవా? "

"ఆవేమి మాటలండి! దేవతల్ని అలా—"

సురేంద్రుడు నవ్వుతూ అన్నాడు—"సరే. నేనిక దేవ

తల వేర్లు ఎత్తను! కాని ఒకపని చేయగలవా, నీకు అయిదు వేల రూపాయలిస్తాను?"

"ఏం పని?" శాంతి ఉత్సాహంతో అడిగింది.

గోడను సురేంద్రుని ఫోటో ఉన్నది! దాని వంక చూపిస్తూ అన్నాడు—"ఆబొమ్మను—"

"ఏం చేయాలి?"

"నలుగురు బ్రాహ్మణులచేత మోయించుకొని స్మశానంలోకి తీసుకెళ్ళి తగల బెట్టించాలి."

దగ్గరలో పిడుగు పడితే మొదట రక్తమంతా ఒక్క నిమిషంలో ఎలా పీల్చుకు పోతుందో, సర్పదష్ట రోగిపలె ముఖం నీలవర్ణానికి ఎలా తిరుగుతుందో—అలానే శాంతి కూడా మొదట అయింది. నెమ్మదిగా మళ్ళీ ముఖంలోకి కళ్ళలోకీ రక్తం వచ్చింది—పిమ్మట కరుణా దృక్కులతో భర్త వంక చూస్తూ క్రింపకు నిశ్శబ్దంగా దిగిపోయింది. పురోహితుని పిలిపించి శాస్త్రీయంగా శాంతి జరిగించమని చెప్పి, తన మీద ఒట్టు పెట్టుకొని—"బడదీదీ ఎవరైనా కానీయండి, ఆమె విషయంలో ఇక నేనేమీ మాట్లాడను!" అని ప్రతిజ్ఞ చేసింది. తర్వాత తలుపు బిగించి చాలా సేపటి వరకూ కన్నీరు కారుస్తూ కూర్చుంది. ఇంత కఠినవాక్యాలు ఆమె జీవితంలో ఎప్పుడూ వినలేదు.

సురేంద్రుడు కూడా కాసేపు నిశ్శబ్దంగానే కూర్చుని తర్వాత లేచి బయటికి వెళ్లిపోయాడు. కచేరిలో మధుర బాబు కనబడగానే — "గోవిందపురంలో వేలం వేసింది ఎవరాస్తి?" అని అడిగాడు.

"రామతను సన్యాలు విధవ కోడలిని—"

"ఎందుకు?"

"పని సంబంధమైనవాళ్ళనుంచీ శిస్తు బకాయిపడ్డది."

"ఏదీ ఖాతా చూపించు, చూస్తాను—"

మధుర బాబు మొగము పాత బుగ్గుడయ్యాడు. తర్వాత కాస్సె లెప్పుల్లుకుని "ఇంకా చిట్టాలు పాటా నుంచి తీసుకు రాలేదు," అన్నాడు.

"కోర్టుకు రావటానికి మనిషిని పంపు. ఆవిడవల్ల తల దాచు కోవటానికైనా చోటున్నదా?"

"లేదను కుంటాను."

"అయితే ఇప్పుడు ఎక్కడ ఉంటుంది?"

"ఇన్నాళ్ళ నుంచీ ఉంటున్న చోటునే ఉంటుం దనుకుంటా," అన్నాడు, మధుర బాబు ధైర్యం తెచ్చుకుని.

"ఇన్నాళ్లనుంచీ ఎక్కడ ఉంది?"

"పలక్కాయ—తెప్పడిగాలింపు."

"తండ్రిగారి పేరేమిటో తెలుసునా?"

"ఆ, వ్రజరాజ లాస్కాడి."

"విధవ పేరు?"

"మాధవీ దేవి."

సుబేదారుడు తల వంచుకొని అక్కడే కూలబడ్డాడు. మధుర బాబుకు యేమీ అర్థంకాలేదు. "ఏమయింది బేమిటని?" అని అడిగాడు.

సుబేదారుడు జవాబివ్వకుండా నౌకరును పిలిచి ఆజ్ఞాపించాడు—"మంచి గుర్రాని తొక్కడానికి జీను వేయమని

చెప్పాం—నేనప్పుడే గోవిందపురం వెళ్ళాలి. ఇక్కడినుంచి గోవిందపురం ఎంత దూరం ఉంటుందో తెలుసునా?"

"దాదాపు పదికోసు లుంటుంది."

"ఇప్పుడు తొమ్మిది ఘంటలయింది. ఒంటి ఘంటలోపుగా వెళ్ళగలనా?"

"వెళ్ళవచ్చు."

గుర్రం వచ్చినాక చూసినపైన ఎక్కి "ఎటువైపు?" అని అడిగాడు సురేంద్రుడు.

"ఉత్తరపుదిక్కు, కొంతి మూలంపోయినాక పడమటికి తిరిగాల్సి ఉంటుంది."

గుర్రంకొరడా దెబ్బతిని పరుగు పెట్టింది.

ఈమాటవిని శాంతి దేవలా గృహంలో తల నెత్తుగు శాకేలట్లు నేలకువేసి కొట్టుకొని—"దేవీ! ఇదేనా నీకోరిక! నా నాథుడు తిరిగి దక్కుతాడా?" అని రోదించు ది.

తర్వాత ఇద్దరు గుర్రపు రౌతులు గోవిందపురం వెళ్ళి చూచారు. శాంతి కిటికీలోంచి కళ్ళు తుడుచుకొంటూ వారిని చూసింది—"కాళీమాతా! నీకు కోడు వేటలు బలిస్తాను—నీకు యేది కానలసినా ఇస్తాను. నా నాథుని తిరిగి ఇవ్వి. హృదయం చీల్చి రక్తం ఇస్తాను—ఎంత కావలసినా! ఓ దుర్గా! నీదాహం తీరేటంత రక్తం యిస్తాను!" అని కాళి నుద్దేశించి ప్రార్థించింది.

గోవిందపురం ఇంకా రెండు క్రోసులదూరం ఉంటుంది. గుర్రం దుమ్ము రేపుతూ నురుగు కక్కుతూ శక్తికొద్ది పరుగెత్తుతూ ఉంది. మిటమిటలాడే ఎండ—

తల మాడిపోతూ ఉన్నది.

గుర్రమీద ఉన్నా, సురేంద్రుని శరీరం ఉడికిపోతూ ఉన్నది. లోపలఉన్న ప్రతి నాడీ ప్రబద్దలవుతున్నట్లుగా తోచింది. వాంతి వచ్చేటట్లుగా కూడా ఉంది. భోక్కు మన్నాడు—రెండు గుక్కల నెత్తురు దుమ్ము కొట్టుకొని ఉన్న అతని చొక్కామీద పడింది. సురేంద్రుడు చేతితో మూతి తుడుచుకొన్నాడు.

ఒంటిఘంటకు ముందే గోవిందపురంచేరి ఊరిబయట ఉన్న దుకాణదారుని, "గోవిందపురం ఇదేనా?" అని అడిగాడు.

"ఆ."

"రామతను సన్యాల్ ఇల్లెక్కడ?"

"ఆవైపు—"

మళ్లీ గుర్రం పరుగెత్తింది. కాసేపట్లోనే తనకు కావలసిన ఇంటిముందుకువచ్చి నిలబడ్డాడు. వాకిట్లో వీరి బంట్రోతే ఉన్నాడు. యజమానుని చూడగానే నమస్కరించాడు.

"ఇంట్లో ఎవరున్నారు?"

"ఎవ్వరూ లేరండి."

"ఎవ్వరూ లేరా—ఎక్కడికి వెళ్లారు?"

"ఉదయాన్నే పడవ చేసుకుని వెళ్లిపోయారండి"

"ఎక్కడకు—ఎటు?"

"దక్షిణపువైపుకు—"

"నది వొడ్డున త్రోవ ఉందా? గుర్రం పోవటానికి

వీలుందా?"

"నాకు తెలియదండి—లేదనుకుంటాను."

మళ్ళీ గుర్రం పరుగెత్తింది. రెండు క్రోసులు పోయినాక దోవ సరిగా లేదు. సుబేందుడు గుర్రాన్ని వదలిపెట్టి కాలినడకను బయలుదేరాడు. ఒకమాటు గుడ్డలవంక చూచుకున్నాడు. చొక్కాలేండా నెత్తురు, దుమ్ముతోకలసి ఎండుకు పోయి ఉన్నది. పెదవులవెంట ఇంకా నెత్తురు కారుతూనే ఉన్నది. నదిలోదిగి నోరు కడుక్కొని దోసెడు నీళ్లుతాగి మళ్లీ పరుగుతీశాడు. కాళ్ళను చెప్పలులేవు. శరీరమంతా ధూళి—నెత్తురు మచ్చలూ! అతని ఎదురు రొమ్ములేండా నెత్తురు ఎవరో చల్లినట్టుగా ఉన్నది.

పొద్దు బాగా ఏట వాలింది. కాళ్ళు ముందుకు సాగటం లేదు—ఒక్కమాటు గనక మేను వాల్చగలిగితే ఈ జీవితాని కంతకూ సుఖనిద్ర పోవచ్చు. ఈ ఆశతోటే—అంతిమ శయ్యమీద ఈ జీవితాని కంతకూ చిరవిశ్రాంతి దొరుకుతుందనే నమ్మకంతోటే...అతడు ఉన్మత్తునివలె పరుగెత్తుతూ ఉన్నాడు. ఈదేహంలోఉన్న శక్తినంతా బాధను లెక్క చెయ్యకుండా—ఖర్చుపెట్టి మరణ శయ్యను ఆశ్రయిస్తాడు. ఇక లేవడు!

నదిమలుపు—ఆ కనపడేది నావకాదా? కూలీలు నది కట్టలు బాగు చేస్తున్నారు—"బడదీదీ" అని సుబేందుడు కేక వేశాడు.

ఎండి పోయిన గొంతు నుంచి మాట బయటకు రాలేదు. రెండు మూడు నెత్తురు చుక్కలు మాత్రం పడ్డవి.

"బడదీదీ!"—మళ్లీ రెండు మూడు చుక్కల నెత్తురు. కూలీలు పడవను ఆపించారు. సురేంద్రుడు దగ్గరకు వచ్చి మళ్ళీ పిల్చాడు—"బడదీదీ!"

ఆపగలంతా పస్తుండటంచేతనూ మనోవ్యధ మూలానూ, మాధవి నిర్జీవి వలె నిద్రస్తూఉన్న నంతోషకుమారుని పక్కన పండుకొని ఉన్నది హఠాత్తుగా ఈ పిలుపు ఆమె చెవిని పడింది.

పూర్వపరిచిత స్వరంతో ఎవరు ఆమెను పిల్చేది? మాధవి లేచి కూర్చుని ముఖం బయటికి పెట్టి చూసింది. శరీర మంతటా ఏమిటో గుమ్మ? మాష్టరుగారు కారూ?—"ఓ అమ్మా! శీఘ్రంగా నావను ఒడ్డుకు పోనిమ్మని సరంగుతో చెప్పు!"

సురేంద్రుడు నెమ్మదిగా నదిఒడ్డున మేను వాల్చాడు. అందరూ కలిసి సురేంద్రుని నావలోకి చేర్చారు, ముఖమూ కళ్ళూ తడిగుడ్డతో తుడిచారు. నావికులలో ఒకడు వీరిని ఎరుగు. వీరే లలితపురం జమీందారు గారని వాడు చెప్పాడు.

"లలితపురం ఈరాత్రికి చేర్చగలరా? మీఅందరికీ తలా వొకహారం ఇస్తాను," అని మాధవి రత్నఖచిత స్వర్ణ హారం మెడలో నుంచి తీసి నాడిచేతిలో పెట్టింది. స్వర్ణ హారం చూసి నావలోనుంచి ముగ్గురు మనుష్యులు తాడుభుజాన పెట్టుకొని దిగారు. "వెన్నెల రాత్రిళ్ళు, తెల్ల వారేల్లోపల చేర్చగలం, తల్లీ!" అన్నాడు ఒక నావికుడు.

సాయంకాలం సురేంద్రునికి స్మృతి వచ్చింది. కళ్ళు

చెరచి మాధవి ముఖం వంక చూస్తూ ఉన్నాడు. మాధవి ముఖం మీద అప్పుడు అనగు శరం లేదు. శిరస్సు చెరగుతో కప్పి ఉన్నది. సురేంద్రుని తల తొడమీద పెట్టుకొని ఇదమిత్థం నిశ్చలంగా కూర్చుని ఉంది. కొంచెంసేపు అలానే చూచి సురేంద్రుడు అడిగాడు, "నీవు బడదీదీవా?"

మాధవి చీర చెరగుతో అతని పెదవి మీద ఉన్న రక్త బిందువులు జాగ్రత్తగా తుడిచింది. తర్వాత తనకళ్లు తుడుచుకొంది.

"నీవు బడదీదీవా?"

"నేను మాధవిని."

సురేంద్రుడు కళ్లు మూసుకొని మృదుస్వరంతో అన్నాడు—

"ఆ, అదే—"

విశ్వం లోని విశ్రాంతి అంతా ఈ బడిలోనే దాగి ఉన్నట్లుంది. ఇన్నాళ్ళ తర్వాత సురేంద్రుడు దానిని వెదకి, అనుభవించ కలిగాడు. పెదవుల మీద రక్తముతో కూడిన చిరునవ్వు కూడా కనిపించింది. "బడదీదీ, ఎంత బాధ!" అని నిట్టూర్చాడు.

గలగల నీళ్ళను కోసుకుంటూ నావ పోతూ ఉన్నది. పడవ కప్పులోంచి సురేంద్రుని ముఖం మీద చంద్ర కిరణాలు పడుతూ ఉన్నవి. దాసి చిరిగిపోయిన విసనకర్ర తీసుకొని నెమ్మదిగా విసురుతూ ఉన్నది. సురేంద్రుడు నెమ్మదిగా—"ఎక్కడికి పోతున్నాము?" అని అడిగాడు.

"ప్రమీల అత్తగారింటికి!" అన్నది మాధవి భగ్న

కంఠంలోంచి.

"భీకరమైన స్థితిలో చుట్టాలింటికి పోవచ్చునా, బడదీదీ?"

౧౦

స్వగృహమున తన పడక గదిలో బడదీదీ ఒడిలో తల పెట్టి సురేంద్రుడు మృత్యుశయ్య మీద పడుకుని ఉన్నాడు. కళ్ళు రెండూ శాంతి తన వెడిమో పెట్టుకొని కన్నీటితో గడిగివేస్తూ ఉన్నది. పాబుగారు ఉన్న డాక్టర్లు అందరూ ఎంతగా ప్రయత్నించి, పరిశ్రమచేసికూడా రక్తాన్ని ఆపలేకపోయారు. అయిదు సంవత్సరాల క్రితం తగిలిన ఆ దెబ్బమూలానే ఇప్పుడు రక్తం కక్కుతున్నాడు.

మాధవి అంతరంగంలో ఏమున్నదో నేను చెప్పలేను. నాకు సరిగా తెలియదు కూడా. కాని, అయిదు సంవత్సరాల క్రితం జరిగిన సంగతులు జ్ఞప్తికి తెచ్చుకొంటున్నదని మాత్రం ఊహిస్తున్నాను. ఇంటోనుంచి అప్పుడామె అతన్ని వెళ్ళిగొట్టిందికాని తిరిగి తీసుకురాలేక పోయింది. ఇప్పుడు, అయిదు సంవత్సరాలు గడిచినాక సురేంద్రుడామెను తిరిగి తీసుకువచ్చాడు.

పొద్దు కుంకింది. గదిలో దీపం జ్యోతివలె వెలుగుతున్నది. సురేంద్రుడు ఒకమాట మాధవి ముఖం వంక చూశాడు. కళ్ళలోగర ఇంతి సూర్చుని ఉన్నది. ఆమెకు విషపడుతుందేమోనని మాధవి ముఖమును చేతితో దగ్గరకు లాగి మెల్లగా అన్నాడు—"బడదీదీ! నీకారోజు

జ్ఞాపకమున్నదా— నన్ను ఇంట్లోనుంచి వెళ్ళగొట్టితివే! దానికే నిన్నప్పుడు వెళ్ళగొట్టి పగ తీర్చుకున్నాను ఏమంటావ్— బదులు భార్యీ అయిందా?"

ఒక్క క్షణంలో మూర్ఛవి స్మృతి తప్పి సుదేష్ణ పక్కనే పడిపోయింది. తెలివివచ్చేవరకు ఇల్లంతా రోదన ధ్వనితో నిండి ఉన్నది.

లక్ష్మీ ప్రెస్, తెనాలి 1000/4—1939

యువ ప్రచురణలు

నాలుగేసి అణాలు

1	కారుణ్యం	...	...	కుటుంబరావు
3	రూమ్ టు లెట్	...	...	బాలకృష్ణశాస్త్రి
4	కాంతం కైఫీయతు	...	...	మునిసుబ్రహ్మణ్యం
5	స్వగతం	...	...	కుటుంబరావు
6	కలికి	...	...	బుద్ధరాజు
7	బ్రాహ్మణీకం	...	...	వెంకటచలం
8	యువకథావళి	...	...	వివిధరచయితలు
9	ఇల్లరికం	...	...	కుటుంబరావు

యువానుబంధం ఆరు అణాలు

త్రిలోచన కవిరాజు ... ... రవీంద్రనాథఠాగూర్

అనువాదం—చక్రపాణి

యువకార్యాలయం, తెనాలి